0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 245 విశాఖపట్నం, 14 జూలై 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైకాపాకు పంచకర్ల బైబై

పార్టీలో కనీస గౌరవం లేదని ఆవేదన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ వైసీపీలో మొదటి వికెట్ పడింది. వైసీపీ ప్రభుత్వానికి కోలుకోలేని దెబ్బ తగిలిందని చెప్పాచ్చు. విశాఖపట్నం వైస్ఆర్సిపి పార్టీ జిల్లా సారధి, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జిల్లా అధ్యక్ష పదవితోపాటు వైఎస్ఆర్సీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయటంపై పార్టీలో గుబులు మొదలైందని చెప్పాలి.పంచకర్ల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంగా ఎన్నో సమస్యలు సీఎం దృష్టి కి తీసుకు వెళ్లాలన పరిస్కార మార్గం దొరకలేదని ఆవేదన వ్యక్తపరిచారు. పార్టీలో సమస్యంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లామని పలుమార్లు ప్రయత్నించాన ప్రయత్నం పుణ్యమైందన్నారు. , ప్రజా సమస్యలు, కిందిస్థాయిలో సమస్యలను తీర్చలేనప్పుడు ఈ పదవిలో ఉండటం, సమస్యనం కొదని భావిస్తూ రాజీనామా చేస్తున్నానని విజ్ఞప్తి

(మిగతా 2లో)

రాష్ట్రంలో 3 హైవే ప్రాజెక్టులకు గడ్కరీచే శంకుస్థాపన

కేంద్ర రహదారి రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, 3 జాతీయ రహదారి ప్రాజెక్టులకు తిరుపతిలో ఇవాళ శంకుస్థాపన చేశారు.

ఈ ప్రాజెక్టుల మొత్తం పొడవు 87 కిలోమీటర్లు, వ్యయం రూ.2,900 కోట్లు.

ఎన్‌హెచ్-71లోని నాయుడుపేట-తూర్పు కణుపూర్ సెక్షన్‌లో, 1,399 కోట్ల పెట్టుబడి వ్యయంతో చేపట్టే 35 కి.మీ. పొడవైన రహదారి ప్రాజెక్టుకు మొదట శంకుస్థాపన చేశారు. ఎన్‌హెచ్ 516డబ్ల్యూలోని చిల్లకూరు క్రాస్-కృష్ణపట్నం పోర్టు సాత్ గేట్ సెక్షన్‌ల్, ?909 కోట్ల వ్యయంతో నిర్మించే 36 కి.మీ. ప్రాజెక్టు రెండోది. ఎన్‌హెచ్-516డబ్ల్యూ, ఎన్‌హెచ్-67లోకి వచ్చే తమ్మినపట్టం-నారికేళవలై సెక్షన్‌ల్, ?610 కోట్ల వ్యయంతో ఏపూరు నుంచి కృష్ణపట్నం ఓడరేవు వరకు 16 కి.మీ. పొడవైన నాకాశ్రయ రహదారి నిర్మాణం మూడో ప్రాజెక్టు.

కృష్ణపట్నం నౌకాశ్రయానికి ఎలాంటి అవాంతరాలు లేని, సురక్షితమైన రవాణా సదుపాయం ఈ ప్రాజెక్టుల లక్ష్యం శ్రీ గడ్కరీ చెప్పారు. జాతీయ బృహత్తర పథకం ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలు, నెల్లూరులోని సెజ్‌లకు వేగంగా చేరడానికి ఈ ప్రాజెక్టుల వల్ల అవకాశం లభిస్తుందని చెప్పారు. తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకు ప్రయాణించే భక్తుల భద్రత, సౌకర్యం పెరుగుతుందన్నారు. గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, దేశవ్యాప్తంగా వేగవంతమైన, అవాంతరాలు లేని,

(మిగతా 2లో)

భాజపా రాష్ట్ర పగ్గాలు చేపట్టిన పురంధేశ్వరి

ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల దుస్థితేంటో ప్రజలను అడిగితే తెలుస్తుందని ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు.

విజయవాడ: రాష్ట్రంలో రహదారుల దుస్థితేంటో ప్రజలను అడిగితే తెలుస్తుందని ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆమె విజయవాడలోని పార్టీ కార్యాలయంలో నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పురందేశ్వరి.. వైకాపా సర్కారు తీరును ఎండగట్టారు.

"రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా. భాజపాపై రాష్ట్రంలో దుష్ప్రచారం జరుగుతోంది. ఓట్లతో నిమిత్తం లేకుండా ఏపీకి భాజపా సహకరిస్తోంది. కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు రూ.6 వేలు ఇస్తున్నాం. రైతు భరోసా కింద ఇచ్చే డీబీటీల్లో కేంద్ర నిధులే ఉన్నాయి. రైతులకు రూ.12,500 ఇస్తామన్న జగన్ హామీ ఏమైంది? పదే తరగతి బాలుడిపై పెట్రోల్ పోసి చంపేశారు. అధికార పార్టీ ఎంపీ ఇంట్లో కిడ్నాపర్లు 2 రోజులున్నారు.

(మిగతా 2లో)

టిడ్కో గృహాలపై అధికారులతో చైర్మన్ జమ్మాన భేటీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నేడు టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగంగా టిడ్కో కార్యాలయంలో టిడ్కో ఇంజనీరింగ్, జి.వి.యం.సి. యూ. సి.డి మరియు కాంట్రా క్టింగ్ ఏజన్సీ ప్రతినిధులకు నిర్వహించే అత్యున్నత స్థాయి సమీక్ష సమావేశములో పాల్గొ నడం జరిగింది.

ఈ సమీక్ష సమావేశములో టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు చైర్మన్ గారిని పుష్ప గుచ్ఛంతో ఘనముగా సత్కరించడం జరిగింది. తదుపరి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 12 ప్రాంతాలతో పాటుగా నిర్మాణం

(మిగతా 2లో)

11వ వార్డులో మేయర్‌చే శంకుస్థాపనలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అభివృద్ధి ధ్యేయంగా ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 3 వ జోన్ 11వ వార్డు పరిధిలోని బాలాజి నగర్, వినాయక నగర్, దుర్గమ్మ గుడి నుండి డ్రైవర్స్ కాలనీ బల్లెలు గ్రౌండ్ వరకు, ముస్తఫ్ కాలనీ అప్పర కాలనీ భరత్ నగర్ దగ్గర తదితర ప్రాంతాల్లో బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు.

ముఖ్యంగా వార్డులలో ఇప్పటికే కాలువల, రోడ్లు, కళ్యాణ్ మండపం , సామాజిక భవనాలు

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని, అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్ళువలే పాలన సాగిస్తున్నారని తెలిపారు. రూ.29 లక్షలు వ్యయంతో బాలాజి నగర్ నుండి వినాయక దెంపుల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.35 లక్షల వ్యయంతో దుర్గమ్మ గుడి నుండి డైవర్స్ కాలనీ బల్లెలు గ్రౌండ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.55 లక్షల వ్యయంతో ముస్తఫ్ కాలనీ జ ంక్షన్ సొదరుల కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, రూ.39 లక్షల వ్యయంతో ముస్తఫ్ కాలనీ అప్పర కాలనీ భరత్ నగర్ తదితర ప్రాంతాల్లో బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగింది.

(మిగతా 2లో)

ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణలకై ప్రభుత్వ ఉత్తర్వులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవోనెం. 301,388 ద్వారా క్రమబద్ధీకరణ పట్టాలను పొందిన భూములకు కన్వేయన్స్ డీడ్ ప్రక్రియ ప్రారంభించినట్టు జాయింట్ కలెక్టర్ కే.ఎస్.విశ్వనాథన్ తెలియజేసారు . గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జీవోనెం. 301, 388 ద్వారా అర్హులైన లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడ్ ప్రక్రియపై పత్రిక విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో BPL మరియు APL కుటుంబాలకు నివాస గృహాల ద్వారా ప్రభుత్వ భూములలో అభ్యంతరం లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించడానికి మరియు అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా మరియు మార్కెట్ విలువ చెల్లింపుపై క్రమబద్ధీకరణ పట్టాలను గతంలో జారీ చేయుట

జిల్లాలో G.O.Ms.No.388 కింద 8401 దరఖాస్తులల్లో 5890 కేసులకు క్రమ బద్ధీకరణ మొత్తం పూర్తిగా చెల్లించ బడిందని తెలిపారు. 5890 కన్వేయన్స్ డీడ్లలో 3435 కేసులు 100 చదరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్నాయని , వీటికి లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కేవలం వినియోగదారు రుసుము రూ. 500 చెల్లించాల్సార్రు. 100 చదరపు గజాల పైన వున్న 2455 లబ్ధిదారులు గతంలో చెల్లించిన క్రమబద్ధీకరణ ఖర్చుపై 7.5% రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాలని చెప్పారు. తేది 14-07-2023 నుండి టైమ్లైన్ షెడ్యూల్ ప్రకారం వార్డులలో లబ్ధిదారులకు అనుకూలంగా కన్వేయన్స్ డీడ్ అమలు చేయబడుతుందని వివరించారు.

అదేవిధంగా జీవో నెంబర్ 301 ద్వారా 7441 దరఖాస్తులు అందాయని పీటిలో 7228 మంది కేసులకు పూర్తిగా క్రమబద్ధీకరణ మొత్తం చెల్లించినట్లు పేర్కొన్నారు. వీరందరికీ తేది.1 4.07.2023 నుండి టైమ్లైన్ షెడ్యూల్ ప్రకారం కన్వేయన్స్ డీడ్ అమలు చేయబడుతుందని వివరించారు. సంబంధిత మండల తహశీల్దార్లు కన్వేయన్స్ డీడ్లను అమలు చేస్తారని తెలిపారు. ఈ క్రమబద్ధీకరణ ద్వారా పొందిన టైటిల్ డీడ్ పట్టాలు పూర్తి అనుభవంతో రిజిస్ట్రేషన్ హక్కులు కలిగి ఉంటాయని

(మిగతా 2లో)

నేడు నింగిలోకి ఎల్‌వీఎం3-ఎం4

చంద్రయాన్ 3

ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న చంద్రయాన్ 3 శుక్రవారం నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగానికి గురువారం మధ్యాహ్నం కౌంట్‌డౌన్ మొదలైంది.

జాబిల్లిపై అన్వేషణ కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చంద్రయాన్-3 ప్రయోగానికి రంగం సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో ఈ ప్రయోగానికి గురువారం మధ్యాహ్నం 1.05 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ కౌంట్‌డౌన్ దాదాపు 25 గంటల పాటు సాగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 2:35:13 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది.

చంద్రయాన్ సిరీస్‌లో ఇది మూడో ప్రయోగం. ఎల్‌వీఎం3-ఎం4 భారీ వాహకనౌక ద్వారా ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ఈ ఉపగ్రహాన్ని ల్యాండర్, రోవర్ ప్రొపల్షన్ మాడ్యూల్‌తో అనుసంధానించారు. సుమారు 3,84,000 కి.మీ. ప్రయాణించి చంద్రుని నుంచి వంద కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి ఇది చేరుకుంటుంది. ఆ తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంలోని నిర్దేశిత ప్రదేశంలో ల్యాండ్ అవుతుందని ఇస్రో తెలిపింది. దీనిలో ఆర్బిటర్‌ను పంపడంలేదు. చంద్రయాన్ 2లో ప్రయోగించిన ఆర్బిటర్ చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరుగుతోంది. దాన్నే ఇప్పుడు వినియోగించుకోనున్నట్లు ఇస్రో ఇదివరకు వెల్లడించింది.

చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ కోసం ఈ సారి అనేక చర్యలూ తీసుకున్నట్లు ఇస్రో ఇప్పటికే వెల్లడించింది. గత వైఫల్యాన్ని

(మిగతా 2లో)

ఏజీకేర్, స్నేహ సంధ్యలచే ఉచిత పరీక్షలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఎస్. రాజు నేతృత్వంలో ప్రతి నెల రెండవ గురువారం, వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఉచిత బీపీ ,సుగర్ క్యాంపుల నిర్వహించబడును. ఈవారం క్యాంపులో డాక్టర్. సూర్య తేజ పేషెంట్లను పరీక్షించి, సమయానికి మందులు, తగిన వ్యాయామం అవసరమని డాక్టర్ సూచించారు. వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ. అప్పారావు గారు మాట్లాడుతూ, ఈ ఉచిత బీపీ ,సుగర్ వైద్య శిబిరంలో సేవలు అందరూ వినియోగించుకోవాలని, ఉచితంగా పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేయడ తాయని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వైద్య బృందం వుండరి కాకయ్య, ప్రసాద్ నాయుడు, సుమతి, లావణ్య, రత్నం, రవి పాల్గొన్నారు.

స్పెషల్ సెక్రటరీ హౌసింగ్ పి కె దివాన్ సమీక్షా సమావేశం

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): శ్రీకాకుళం కలెక్టర్ సమావేశ మందిరం లో హౌసింగ్ పి డి నక్క గణపతి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిధిగా హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ పి.కె. దివాన్ ఐ.ఎఫ్.ఎస్ పాల్గొన్నారు.

ఈ సమీక్షా సమావేశానికి ముందు పైడి భీమవరం,రాగోలు, లింగాలవలస , ఆమదాలవలస, జగనన్న హౌసింగ్ లేఔట్ లు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేశు మరియు జిల్లా హౌసింగ్ అధికారులతో కలిసి సందర్శించారు.

కలెక్టర్ సమావేశ మందిరంలో హౌసింగ్ సిబ్బంది నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారు గృహ నిర్మాణాలు వేగవంతం చేసే దిశగా సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది సమన్వయం తో నిర్మాణాలు చేపట్టాలి .జిల్లాలో అన్ని నియోజకవర్గాల వారీగా,మండలాల ఏ ఈ, డి ఈ లకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సిమెంట్,ఇసుక ,ఇటుక అవసర నిమిత్తం అందుబాటులో ఉన్నాయా, నీటి సమస్య,కరెంట్ సమస్య లు ఏమైనా ఉన్నాయా అనే విషయాలు అడిగి తెలుసు కున్నారు.

నిర్దేశించిన లేఔట్ లలో ఇండ్ల నిర్మాణం వేగవంతం చెయ్యాలని అన్నారు.

లేఔట్ లలో సమస్యలు గురించి వాకబు చేశారు. జగనన్న లేఔట్ లు శత శాతం పూర్తి కావాలన్నారు . జగనన్న కాలనీ నిర్మాణం జరిగిన వాటిలో ఎవరైనా గృహ ప్రవేశం చేశారా అని అడిగారు ఒక వేళ చేసి ఉంటే వారి వివరాలు అడిగారు.ఇంటి నిర్మాణం పూర్తి అయిన వెంటనే విద్యుత్తు శాఖ వారికి కరెంట్ మీటర్ కొరకు అప్లై చెయ్యాలి .ప్రభుత్వం ఉచితంగా కరెంట్ మీటర్ లబశిదారునికి కేటాయిస్తుంది .విద్యుత్ శాఖ ఎస్ సీ తో మాట్లాడి కొలనీ కి కావాల్సిన కరెంట్ స్తంభాలు,వైరింగ్, ట్రాన్సఫార్మర్ లు త్వరితంగా పూర్తి చేయించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు.

.ప్రతీ బోర్ కూడా సమస్య లేకుండా పని చేసే దిశగా కృషి చెయ్యలన్నారు. సంబంధిత బిల్లు లు కూడా త్వరితగతిన అప్లోడ్ చేయించి పేమెంట్లు లబ్ధిదారులకు వేగంగా అందించే దిశగా కృషి చేయాలన్నారు.సిమెంట్ ,ఇసుక ,ఇనుము కొరత ఉండకూడదు అని అన్నారు . నీటి సమస్య లేకుండా తగు చర్యలు ముందస్తుగా తీసుకోవాల్సిందిగా ఆదేశించారు .

ఇండెంట్ పెట్టిన విధంగా నిర్మాణ సామగ్రి అందుతుందా లేదా తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు తగు సూచనలు సలహాలు చేశారు.రాబోయే రోజుల్లో ఇంకా త్వరగ నిర్మాణలు పూర్తి కావాల్సి ఉంది కాబట్టి ముందస్తుగా నిర్మాణ సామగ్రి అందు బాటులో ఉంచుకోవాలి అని సూచించారు. అసంపూర్తి నిర్మాణాలు జరిగిన వాటికి త్వరితగతిన పూర్తి చెయ్యాలి. ఇంకా ప్రారంభించని లేఔట్ లు నిర్మాణ దిశగా లబ్ది దారులకు ప్రోత్సహించాలి, నిర్మాణ సామాగ్రి అందుబాటులో ఉంచాలి అని అన్నారు. ముఖ్యంగా డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి నిర్మాణాలు వేగవంతం చేసే దిశగా దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రైనేజ్ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టండి అని ఆదేశించారు.ముఖ్యంగా జగనన్న కొలనీలకు ఆర్చ్ (ముఖద్వారం) పటిష్టంగా నిర్మాణం చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో ఏఈ లు, డిఈ లు, ఈఈ లు హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి పౌర స్మృతిని అందుకే వ్యతిరేకిస్తున్నామని స్టాలిన్ లేఖ

ఉమ్మడి పౌర స్మృతికి (యూసీసీ) తాము వ్యతిరేకమని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్పష్టం చేశారు. అందరికీ ఒకే విధానమన్న విధానానికి తాము వ్యతిరేకమని తెలిపారు. యూసీసీని తాము వ్యతిరేకిస్తున్నట్లు స్టాలిన్... లా కమిషన్ కు లేఖ రాశారు. యూసీసీ అమలు వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలపై ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలోని భిన్న వ్యవస్థలను ఇది సవాల్ చేయడంతో పాటు తీవ్రముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

భారత్ అంటేనే భిన్న సంప్రదాయాలు కలిగిన సమాజమని, ఇలాంటి చోట యూసీసీ ఆలోచనను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఆర్టికల్ 29ని అనుసరించి మైనార్టీ హక్కుల్ని గౌరవిస్తున్న భారత్ లౌకిక దేశంగా గర్విస్తోందన్నారు. జిల్లా, ప్రాంతీయ మండళ్ల ద్వారా గిరిజన ప్రాంతాల ప్రజలు వారి సంప్రదాయాలు, పద్ధతులను కాపాడుకునే వెసులుబాటును రాజ్యాంగం కల్పిస్తోందన్నారు. గిరిజన సంప్రదాయాలను ఇది ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

సామాజిక ఆర్థిక అసమానతలను పరిగణలోకి తీసుకోకుండా యూసీసీని అమలు చేస్తే దుష్పరిణామాలు ఉంటాయన్నారు. భారత్ సమాజంలోని భిన్న వర్గాల్లో అభివృద్ధి, విద్య, అవగాహన వేర్వేరుగా వున్నాయని పేర్కొన్నారు. అందరికీ ఒకే విధానం అనే భావనతో యూసీసీని అమలు చేస్తే అసమానతలు మరింత పెరుగుతాయన్నారు.

పంచాంగం

శుక్రవారం 14-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : బ. ద్వాదశి రా. 07.44
నక్షత్రం : రోహిణి రా. 11.45
వర్జ్యం : ప. 03.33 ల 05.11

చరిత్ర సృష్టించిన కియా- కంగ్రాట్స్ చెప్పిన వైఎస్ జగన్..!

అనంతపురం: జర్మనీకి చెందిన కార్ల తయారీ సంస్థ కియా.. చరిత్ర సృష్టించింది. భారత్‌లో 10 లక్షల కార్లను తయారు చేసింది. నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే ఈ ఘనతను సాధించిందా కంపెనీ. శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని పెనుకొండ సమీపంలో నెలకొల్పిన కియా ప్లాంట్‌లో ఇవ్వాళ 10వ లక్ష కారును తయారు చేసింది.

నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే 10 లక్షల మార్క్‌ను అందుకుంది కియా. దీని పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కియా ఇండియా యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. మున్ముందు మరిన్ని విజయాలను అందుకోవాలని జగన్ ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

పెనుకొండ సమీపంలో హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై ఏర్పాటైన ఫ్యాక్టరీలో కియా కార్లు తయారవుతోన్న విషయం తెలిసిందే. దేశం మొత్తానికీ ఈ ప్లాంట్ నుంచే కార్లు సరఫరా అవుతోన్నాయి. ప్లాంట్ నుంచి ఉత్పత్తయిన మొట్టమొదటి కారును 2019 డిసెంబర్‌లో వైఎస్ జగన్ ఆవిష్కరించారు. ఆ తరువాత కియా యాజమాన్యం తన ప్లాంట్‌ను సైతం విస్తరించింది.

కరవు జిల్లాగా పేరున్న అనంతపురంలో కియా కార్ల తయారీ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎవరి హయాంలో బీజం పడిందనే అంశంపై గతంలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కియా కార్ల తయారీ ఫ్యాక్టరీని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయాలంటూ 2007లోనే అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తమకు విజ్ఞప్తి చేశామని అంటూ కియా మోటార్స్ అధినేత వెల్లడించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ఈ ఫ్యాక్టరీకి శంకుస్థాపన జరిగింది. కరవు జిల్లాకు తానే కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చానంటూ చంద్రబాబు చాలా సందర్భాల్లో చెప్పుకొన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావుడీగా చంద్రబాబు ఓ కారును కూడా ఆవిష్కరించారు. అది అప్పట్లో వివాదానికి కారణమైంది.

జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న కారును అనంతపురం ప్లాంట్‌లో ఉత్పత్తి చేసినట్లు చూపించారని, ఎన్నికల్లో లబ్ది పొందడానికే చంద్రబాబు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్రయోగించారని అంటూ అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు చెలరేగాయి. ఆ తరువాత- కియా ప్లాంట్.. చెన్నైకి వెళ్లిపోయిందంటూ చంద్రబాబు సహా తెలుగుదేశం పార్టీ నాయకులు గతంలో భారీగా ప్రచారం చేశారు. అదంతా తప్పుడు ప్రచారమంటూ కియా ఇండియా యాజమాన్యం స్పష్టం చేసింది.

భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆగస్టు నెల 15వ తేదీన జరుగు భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కే.ఎస్.విశ్వనాథన్ జిల్లా అధికారులను కోరారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కే.ఎస్.విశ్వనాథన్ వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆగష్టు నెల 15వ తేదీన స్థానిక పోలీస్ బ్యారక్స్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు చేపట్ట వలసిన ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేడుకల నిర్వహణకు పోలీస్ బ్యారక్స్ మైదానాన్ని సిద్ధం చేసి అలంకరించాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు సూచించారు. అలాగే వేడుకల సందర్భంగా సుశిక్షుతులైన పోలీస్, ఎన్. సి. సి దళాలతో సాంప్రదాయ కవాతు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను కోరారు. వేడుకలను తిలకించేందుకు విచ్చేసే ప్రజల కొరకు అవసరమైన టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య సమరయోధులు, అతిధులకు సముచిత ఆసనాలు, ఆతిద్యం కల్పించాలని ఆర్డిఓ, అర్బన్ తహశిల్దారులకు సూచించారు. జెండా వందనం అనంతరం ముఖ్య అతిధి ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తారని, ఇందుకు జిల్లా ప్రగతి పై సమాచారం పొందుపరచి ప్రసంగాన్ని సిద్ధం చేయాలని సమాచార శాఖ డి డి మరియు ముఖ్య ప్రణాళిక అధికారి కి సూచించారు. అలాగే వేడుకల ప్రాంగణంలో మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, వ్యాఖ్యాతలను ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాల విద్యార్థులతో దేశ భక్తి పూరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఈఓకు సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలు తమ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సందేశాలతో అలంకరించిన శకటాలను వేడుకలలో ప్రదర్శించాలని, అలాగే ప్రదర్శనా స్టాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు, వ్యవస్థల ద్వారా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రసంశా పురస్కారాలు అందించేందుకు ప్రతిపాదనలు ఈ నెల 31 తేదీ లోపున తప్పనిసరిగా పంపాలని కోరారు. ఉద్యోగులందరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరు కావాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, డిఆర్డిఏ పిడి శోభారాణి, సమాచార శాఖ ఆర్జేడీ వి .మణిరామ్ , ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు , డిఎస్వో సుర్యప్రకాశరావు, డిఈఓ చంద్రకళ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్, ఎన్. సి. సి. అధికారులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

వైకాపాకు పంచకర్ల బైబై

చేశారు. అధ్యక్షుడిగా తనకు స్వేచ్ఛయుత పరిస్థితులు ఇవ్వలేదని, ప్రత్యర్థులను పార్టీ అనుకున్న రీతిలో విమర్శించలేకపోయానని చెప్పారు. సామాజిక వర్గాల సమావేశాలు పెట్టొద్దని పార్టీ అదేశించిందని తెలియపరిచారు. ఏ. నియోజకవర్గంలోకి వెళ్లిన అక్కడి ఎమ్మెల్యేకు అనుకూలంగా వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త సుబ్బారెడ్డి మాట్లాడతారని పేర్కొన్నారన్నారు. వైయస్సార్సీపి ముఖ్య నాయకులు వైవి సుబ్బారెడ్డికి నాకు మధ్య ఎటువంటి విభేదాలు లేవని తెలియజేశారు.

రాష్ట్రంలో 3 హైవే ప్రాజెక్టులకు గడ్కరీచే శంకుస్థాపన

ఇంధన సమర్థవంతమైన రవాణా సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టులు శ్రీహరికోటలోని నేలపట్టు పక్షుల అభయారణ్యం, షార్ వంటి పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ పర్యాటకాన్ని బలోపేతం చేస్తాయని గడ్కరీ చెప్పారు. తద్వారా, ఉపాధి అవకాశాలను కూడా భారీగా పెరుగుతాయని కేంద్ర మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

భాజపా రాష్ట్ర పగ్గాలు చేపట్టిన పురంధేశ్వరి

ఇళ్ల నిర్మాణానికి 9 ఏళ్లలో రాష్ట్రానికి కేంద్రం రూ.20 వేల కోట్లు ఇచ్చింది. రాష్ట్రంలో ఇప్పటికే 65 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయి ఉండాలి. కానీ, 35 శాతం కూడా పూర్తి కాలేదనేది వాస్తవం. ఈ విషయంలో పేదలకు వైకాపా ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది? రాష్ట్రంలో రహదారుల దుస్థితేంటో ప్రజలను అడిగితే తెలుస్తుంది. ఏపీలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ఉన్న పరిశ్రమలూ తరలిపోతున్నాయి'' అని పురందేశ్వరి విమర్శించారు.

విజయవాడలో బాధ్యతలు స్వీకరణ కంటే ముందు.. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌ను పురందేశ్వరి సందర్శించారు. తండ్రి ఎన్టీఆర్ సమాధి వద్ద తన నియామక పత్రాన్ని ఉంచి పుష్పాంజలి ఘటించారు. ఆ తర్వాత గన్నవరం చేరుకున్న ఆమెకు.. కార్యకర్తలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. అపై భారీ వాహన ప్రదర్శనతో విజయవాడకు వచ్చి.. అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. పురందేశ్వరి వెంట ఏపీ భాజపా మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, నేతలు సత్యకుమార్, కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

టిడ్కో గృహాలపై అధికారులతో చైర్మన్ జమ్మాన భేటీ

జరుగుతున్న మిగిలిన ప్రాంతాలలో టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతి పై సంభందిత ఇంజనీరింగ్ అధికారులు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాల వ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విధముగా సమిష్ట కృషి చేయాలని అధికారులకు మరియు టాటా, సింఘన్, వెల్కో, రఘురాం, MSR ద్వారకా, L&T, ఇంద్రజిత్ మెహతా, DEC ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు ఎస్.ఎస్.ఇంజనీరింగ్ ఏజెన్సీస్ వారికి తెలియజేయటం జరిగింది.

త్వరలో ప్రారంభోత్సవం చేయబోయే సత్యనారయణ పురం (2744), దబ్బంద (1920), కొమ్మాది (336), దువ్వాడ (1056),అప్పికొండ (816), నడుపురూ (960) ములగాడ (336) బర్మా కాలనీ (48), తలారవానిపాలెం (1200) కొండ కొప్పాక (288) మరియు సిరశపల్లి (384) మొత్తము మీద 10096 గృహాలకు సంబందించి టిడ్కో ఇంజినీరింగ్ అధికారులను మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.

ఇప్పటికే రాష్ట్రంలో విజయనగరం ఉమ్మడి తూర్పు గోదావరి ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో,ఉమ్మడి గుంటూరు ఉమ్మడి క్రిష్ణా మరియు ఉమ్మడి విశాఖ జిల్లాలలో ఇప్పటికే డబ్బై రెండు వేల గృహాలు అందిచడం జరిగింది అన్ని ప్రాజెక్ట్ ప్రాంతాలలో హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి.పి) ఇన్ఫ్రాస్ట్రక్చర్ (రోడ్లు మంచినీటి డ్రైనేజ ఎలక్ట్రికల్) అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులు కు అందించాలి అని అధికారులకు ఆదేశించడమైనది.

అదే విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో యూ.సి.డి మరియు మెప్మా డిపార్ట్మెంట్ అధికారులు మరియు టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని సూచించడం జరిగింది.

పైన తెలిపిన టిడ్కో సూపరెంటెన్డింగ్ ఇంజనీర్స్ డి.శ్రి.నరసింహ మూర్తి, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ సుధాకర్ గారు,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ఉమా మహేశ్వరి, సంధ్య, రాజేష్ చంద్ర,వారి సహోద్యోగులు, ఉమెన్ ఎంపవర్మెంట్ స్పెషలిస్ట్ అశ్విని, సి.ఎల్.టి.సి సభ్యులు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

11వ వార్డులో మేయర్‌చే శంకుస్థాపనలు

తోపాటు పారిశుద్ధ నిర్వహణ, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, మొదలైనవి అభివృద్ధి చేయడం జరుగుతుందని అలాగే సంక్షేమ పథకాలలో కూడా రాజీ లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి జగనన్న సురక్ష ద్వారా పథకాలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, వైయస్ఆర్సీపీ నాయకులు, వార్డు సచివాలయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణలకై ప్రభుత్వ ఉత్తర్వులు

అన్నారు. పూర్తి హక్కులతో అమ్మకం ,తనఖా చేయుటకు హక్కులు ఉంటాయన్నారు . ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకొని త్వరత గతిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అన్నారు .

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్. శ్రీనివాస్ మూర్తి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రామారావు తదతరులు పాల్గొన్నారు.

నేడు నింగిలోకి ఎల్‌వీఎం3-ఎం4

విశ్లేషించుకొని, దాన్ని అధిగమించేలా (ఫెయిల్యూర్ బేస్డ్ డిజైన్) చంద్రయాన్-3ని రూపొందించామని పేర్కొంది. అనుకోని అవాంతరం తలెత్తినా ల్యాండర్.. విజయవంతంగా చంద్రుడిపై దిగేలా కసరత్తు చేపట్టినట్లు తెలిపింది. ఈసారి ల్యాండింగ్‌కు లక్ష్యంగా కొంత విశాలమైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకున్నట్లు ఇస్రో పేర్కొంది. చంద్రయాన్-3లో ఇంధన పరిమాణాన్నీ పెంచామని, అందువల్ల అవసరమైతే అది ప్రత్యామ్నాయ ల్యాండింగ్ ప్రదేశాకి చేరుకోగలదని వెల్లడించింది.

ఇప్పటి వరకు అమెరికా రష్యా, చైనా దేశాలు చంద్రుడి ఉపరితలంపై విజయవంతంగా తమ వాహక నౌకలను ల్యాండ్ చేయగలిగాయి. ఈ మైలురాయిని సాధించిన నాలుగో దేశంగా అవతరించాలని భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే.. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా 2019లో చంద్రయాన్-2 ప్రయోగాన్ని చేపట్టింది. అయితే, చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌ల్యాండింగ్ సమయంలో విఫలమైంది. అంతకుముందు.. 2008లో చంద్రయాన్-1 (ల్యాండర్ లేకుండా ఆర్బిటర్, ఇంపాక్టర్‌తో జరిపిన ప్రయత్నం)ను చేపట్టింది. తాజాగా చేపడుతోన్న చంద్రయాన్ 3 మిషన్ విజయవంతమైతే మాత్రం భారత అంతరిక్ష పరిశోధనలో కీలక అడుగుపడినట్లే..!

లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన వందలాది మంది మంగళగిరి వైసీపీ నేతలు, కార్యకర్తలు

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీ అగ్రనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్రకు నేడు, రేపు విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఓ కోర్టు పని మీద లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది.

మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు వందల సంఖ్యలో లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వందలాది మంది వైసీపీ వాళ్లు తమ కుటుంబాలతో కలిసి వచ్చి తెలుగుదేశం వెంటే తాముంటామంటూ నినదించారు. లోకేశ్ వారందరికీ పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆత్మీయ స్వాగతం పలికారు. నేటి నుంచి మనమంతా టీడీపీ కుటుంబసభ్యులమని, టీడీపీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేద్దామని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారితో లోకేశ్ సెల్ఫీలు దిగారు.

ఈ సందర్భంగా లోకేశ్ ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే దేశమంతా మంగళగిరి నియోజకవర్గం వైపు చూసేలా ప్రగతిపథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు.

గత ఎన్నికల్లో తాను స్వల్ప తేడాతో ఓడిపోయినా నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ప్రజల కోసం 23 సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నానని తెలిపారు. ఆరోగ్యరథం, పెళ్లికానుక, తోపుడు బండ్లు, జలధార, కుట్టు మిషన్లు, వెల్డింగ్ మిషన్లు, పండుగ కానుకలు, చేనేతలు-స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత తనదేనన్నారు.

మన రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో ఏ ఒక్క ఎమ్మెల్యే అయినా, ఓడిపోయిన వారైనా తాను చేసినట్టు సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేశారేమో కనుక్కోండని ప్రజలకి సూచించారు. మీరు రెండు సార్లు గెలిపించిన ఎమ్మెల్యే వల్ల మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? నేను చేసిన సంక్షేమంలో కనీసం 10 శాతం అయినా చేశాడా? అని లోకేశ్ ప్రశ్నించారు.

తనని గెలిపిస్తే పేదరికం లేని, ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. తాను పాదయాత్రలో వున్నా మనసంతా మంగళగిరిపైనే ఉంటుందన్నారు. ప్రతిరోజూ మంగళగిరి నియోజకవర్గం, ప్రజల బాగోగుల గురించి తెలుసుకుంటూనే ఉంటానన్నారు. ఎవరైనా కష్టంలో ఉన్నానని, సమస్య ఉందని మెసేజ్ పంపినా కూడా స్పందిస్తానని లోకేశ్ భరోసా ఇచ్చారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 14-07-2023

అచ్చమైన భారత రత్నం

అత్యంత అరుష్టవంతుడు, బహు దురదృష్టవంతుడు అయిన రాజకీయనాయకుడు ఎవరయ్యా అంటే చప్పున తట్టే పేరు పీపీ నరసింహారావు.

ఆయన ప్రధానిగా వున్నంతకాలం అందరూ 'ఆహా! ఓహో!' అన్నారు.

పీకల లోతు సమస్యల్లో కూరుకుపోయివున్న దేశ ఆర్థిక వ్యవస్థను నూతన సంస్కరణలతో ఒడ్డున పడేసిన మేధావిగా కీర్తించారు. సంఖ్యాబలం బొటాబొటిగా వున్న పాలక పక్షాన్ని అయిదేళ్ళ పాటు 'పూర్తి కాలం' అధికార పీఠంపై వుంచిన 'అపర చాణక్యుడ'ని వేనోళ్ళ పొగిడారు. అధికారం దూరం అయి, పదవి నుంచి దిగిపోయిన తరువాత పొగిడిన ఆ నోళ్లతోనే ఆయన్ని తెగడం ప్రారంభించారు. పదవికి ప్రాణం ఇచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన పదవికి దూరం కాగానే వాళ్ళు దూరం జరిగారు. పాపీ ఆయన తరవాత కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన వ్యక్తి సీతారాం కేసరిని పీపీని మించిన గొప్ప లక్షణాలేమీ లేవు. కానీ 'పదవే' నర్వస్వమయిన కాంగ్రెస్ వారికి 'కేసరి భజన' సర్వస్వమయిపోయింది. మాజీగా మారిన పీపీపై విమర్శల దాడి మొదలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ 'పత్తిత్తులకు' ఆయన దేశానికి చేసిన 'మేళ్ళు' కానరాలేదు. అయిదేళ్ళు 'తెలుగువాడి' లోని 'వాడినీ, వేడినీ' లోకానికి చాటినవెన్నెల

'వృద్ధ రాజకీయవేత్త', నిస్సహాయంగా న్యాయస్థానాలలో 'బోనులో' నిలబడినప్పుడు, ఆయన పార్టీ వాళ్ళెవ్వరూ ఆయనను పట్టించుకోక పోగా ఏమీ తెలియనట్టు 'కళ్ళు', 'పళ్ళు' మూసుకున్నారు. ప్రధానిగా ఆయన హయాములో జరిగిన తప్పులనీ, పొరబాట్లనీ సమర్థించడం ఈ వ్యాసకర్త ఉద్దేశ్యం కాదు. రాజకీయాల్లో 'కృతజ్ఞత', 'విధేయత' అనే పదాలకి ఆర్థం లేకుండా పోయిందన్న విషయాన్ని విశదం చేయడానికే ఈ వివరణ. గాంధీ, నెహ్రూల కుటుంబానికి చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు భారత ప్రధానిగా ఒక మైనారిటీ ప్రభుత్వాన్ని తన తెలివితేటలతో, మేధస్సుతో పూర్తికాలం అయిదేళ్ళు నడపడమే కాదు, అప్పటికే ఆర్థికంగా కునారిల్లుతున్న దేశాన్ని ఒడ్డున పడేసిన కృతజ్ఞత కూడా ఆయనకు తన సొంత పార్టీ నుంచి లభించలేదు. ఇదీ కాంగ్రెస్ పార్టీలో కృతజ్ఞతకు వున్న స్థానం. ఇదీ ఆ పార్టీలో విధేయతకు లభించే ప్రాధాన్యం. ఒక సాధారణ నాయకుడు చనిపోయినా అతడి పార్థివదేహాన్ని పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజలు దర్శించి కడపటి వీడ్కోలు ఇచ్చేందుకు వీలుగా పార్టీ ఆఫీసులో కొంత సేపు వుంచడం అనేది అన్ని రాజకీయ పార్టీలు అనుసరిస్తూ వస్తున్న సాంప్రదాయం. కానీ కాంగ్రెస్ అధిష్టానానికి ఆయన పట్ల ఆ మాత్రం కనీస మర్యాద చూపాలన్న సోయి కూడా లేకుండాపోయింది.

పీపీ ప్రధానమంత్రిగా వున్నప్పుడు ఏనాడూ ఏనాడూ

ఉల్లిపాయ ఇలా వాడితే తప్పకుండా జుట్టు పెరుగుతుంది

అందువల్ల, బాదం నూనె జుట్టుకు మెరుపును ఇస్తుంది, ఉల్లిపాయ రసం జుట్టు షాఫ్ట్‌ను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు దాని పెరుగుదలను ప్రేరేపిస్తుంది.

నేటి బిజీ ప్రపంచంలో అన్ని వయసుల వారు ఎదుర్కొంటున్న సమస్య జుట్టు రాలడం. ఇలా జుట్టు రాలిందని పశ్చాత్తాపపడే వారు చాలా మంది ఉన్నారు. దీంతో చాలా మందికి రాత్రి నిద్ర పోయింది. జుట్టు రాలినప్పుడు చాలా మంది ఒత్తిడికి గురవుతారు. ఇటువంటి అధిక జుట్టు నష్టం ఒక వ్యక్తికి చాలా సమస్యలను కలిగిస్తుంది.

జుట్టు పెరుగుదలకు ఉల్లిపాయ ఎలా ఉపయోగించాలి? చింతించకు. మన ఇంటి వంటగదిలో ఉల్లిపాయలతో జుట్టు రాలడాన్ని ఆపవచ్చు. ప్రధానంగా ఉల్లిపాయ జుట్టు పెరుగుదలను కూడా ప్రేరేపిస్తుంది. ఎందుకంటే ఉల్లిపాయల్లో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఈ సల్ఫర్ రక్త ప్రవాహాన్ని పెంచుతుంది మరియు కొల్లాజెన్ ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టు పెరుగుదలకు కారణమయ్యే కారకాలలో కొల్లాజెన్ ఒకటి.

హెయిర్ ఫాల్ ను ఒక్క వారంలో అరికట్టాలంటే తలకు వెల్లుల్లిని వాడండి... నరే, జుట్టు రాలడాన్ని నివారించడానికి ఉల్లిపాయను ఎలా ఉపయోగించాలో మీరు అడగవచ్చు. జుట్టు రాలడాన్ని నివారించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి ఉల్లిపాయను ఉపయోగించే మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

ఉల్లిపాయ రసం మరియు బాదం నూనె: బాదం నూనెతో ఉల్లిపాయ రసాన్ని మిక్స్ చేసి మీ తలకు పట్టించి బాగా మసాజ్ చేసి 20 నిమిషాలు నాననివ్వండి మరియు తేలికపాటి షాంపూతో కడగాలి.

కొబ్బరి నూనె కూడా జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది. అలాంటి కొబ్బరినూనెలో 2 టేబుల్ స్పూన్లు తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ ఉల్లిపాయ రసం కలిపి తలకు పట్టించి మసాజ్ చేసి 30 నిమిషాలు నాననిచ్చి తర్వాత కడిగేయాలి.

ఉల్లిపాయ రసం మరియు ఆలివ్ నూనె: జుట్టు రాలడాన్ని నివారించడానికి ఉల్లిపాయ రసం మరియు ఆలివ్ ఆయిల్ చాలా మంచి కలయిక. ఈ మిశ్రమాన్ని తలపై బాగా మసాజ్ చేసి, 30 నిమిషాలు నాననివ్వండి, తర్వాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి.

ఉల్లిపాయ రసం మరియు వెన్నపు నీరు: గోరువెచ్చని నీటిలో ఉల్లిపాయ రసాన్ని మిక్స్ చేసి, తలకు బాగా మసాజ్ చేసి, 20 నిమిషాల పాటు నాననివ్వండి, తర్వాత షాంపూతో శుభ్రం చేసుకోండి. ఇలా వారానికోసారి చేస్తే నెలలోపు జుట్టు రాలడాన్ని పూర్తిగా నివారించవచ్చు.

ఉల్లిపాయ రసం మరియు నిమ్మ: ఉల్లిపాయ రసాన్ని నిమ్మరసంలో కలిపి తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం అరికట్టడంతోపాటు చుండ్రు తొలగిపోయి శరీరాలు శుభ్రంగా ఉంటాయి.

ఉల్లిపాయ మరియు పెరుగు: ఉల్లిపాయను గ్రైండ్ చేసి కొంచెం పెరుగుతో కలిపి తలకు పట్టించి 45 నిమిషాల పాటు నాననిచ్చి, తేలికపాటి షాంపూతో కడిగేస్తే జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు మృదుత్వాన్ని కాపాడుతుంది.

అరటిపండు తింటే థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుందా..!

ఒక దశాబ్దకాలంగా థైరాయిడ్ సమస్య ఎక్కువుతోంది. ఇటీవల థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య బాగా పెరిగిపోయింది. అంచనా ప్రకారం, భారతదేశంలో దాదాపు 42 మిలియన్ల మంది ప్రజలు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారు. పురుషుల కంటే.. స్త్రీలలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం 10 రెట్లు ఎక్కువ. ప్రతి 8 మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ ఉంది. థ్రైరాయిడ్ హార్మోను సవ్యంగా విడుదలకానప్పుడే శరీరంలో ప్రతి కణం సరిగ్గా పనిచేసి, జీవక్రియ పనితీరు బాగుంటుంది. థైరాయిడ్ హార్మోన్ విడుదలలో ఎప్పుడైతే సమతుల్యం లోపిస్తుందో అప్పుడు ఇబ్బందులు తప్పవు. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ... ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి.

థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి. థైరాయిడ్ సమస్యకు దూరంగా ఉండటానికి, థైరాయిడ్ ఉంటే కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే.. లైఫ్‌స్టైల్ మార్పులు చేసుకుని, మంచి ఆహారం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

ప్రొబయోటిక్స్.. ప్రొబయోటిక్స్ థైరాయిడ్ సమస్యకు చెక్ పెడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైరీ ఉత్పత్తులలో ఎక్కువగా లభిస్తాయి. . ప్రొబయోటిక్స్‌తో డిప్రెషన్, మానసిక ఒత్తిడి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అనందంగా ఉండడానికి ప్రొబయోటిక్స్ ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఒత్తిడి తగ్గితే.. చాలా వరకు థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుంది.

కుంకుమ పువ్వు.. రాత్రంతా నానబెట్టిన కుంకుమపువ్వు నిద్రలేవగానే తీసుకుంటే థైరాయిడ్ సమస్యలు ఉన్నవారికి.. మూడ్ స్వింగ్స్ కంట్రోల్‌లో ఉంటాయి. ఇది నెలసరి సమయంలో పొత్తికడుపు నొప్పి, పీఎంఎస్ నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. హైపోథైరాయిడ్ కారణంగా చాలా మంది బరువు పెరుగుతారు. కుంకుమ పువ్వు తీసుకుంటే బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిలో అమైనో యాసిడ్స్ మెండుగా ఉంటాయి. మీరు పడుకునే ముందు ఒక గ్లాసు కుంకుమపువ్వు పాలు తాగితే మంచిది.. ఇది మీకు కాల్షియం, ప్రోటీన్‌లను అందిస్తుంది.

అయోడిన్ డైట్.. థైరాయిడ్ పనితీరుకు తగినంత మొత్తంలో అయోడిన్ అవసరం. అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిక సహాయపడుతుంది. ట్రైఅయోడోథైరోనిన్ , థైరాక్సిన్‌థైరాయిడ్ హార్మోన్లలో అయోడిన్ ఉంటుంది. అయోడిన్ లోపం కారణంగా థైరాయిడ్ సమస్యకు దారి తీస్తుంది. మీ ఆహారంలో పాలు, పెరుగు, చీజ్, గుడ్లు, , అయోడైజ్డ్ ఉప్పు, రొయ్యలు వంటి ఆహారం తీసుకోవాలి.

సెలీనియం : సెలీనియం ఎక్కువగా ఉండే ఎల్తోన్ ట్యూనా, బీఫ్ లివర్, గుడ్లు మొదలైన వాటిని ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సెలీనియం 4ని శరీరంలోని హార్మోన్లతో సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.

అరటిపండు.. రోజూ అరటిపండు తిందే.. థైరాయిడ్ సమస్య కంట్రోల్‌లో ఉంటుంది. అరటిపండులో అయోడిన్ పుష్కలంగా ఉంటుంది. అయోడిన్ శరీరంలో T4ని T3గా యాక్టివ్ చేయడానికి అవసరం.

ఐరన్.. శరీరంలో ఐరన్ లోపం హిమోగ్లోబిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా శరీరంలోని వివిధ హార్మోన్ల స్థాయి పెరగడం, తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ హార్మోన్ T4ని T3గా మార్చడానికి థైరాయిడ్‌కు ఐరన్ అవసరం. మీ డైట్‌లో ఐరన్ పుష్కలంగా ఉండే ఆకుపచ్చ కూరగాయలు, లివర్, అంజీర్, ఖర్జూరం వంటి ఆహారం చేర్చుకోండి.

వేది దగ్గర ఇలా చేయండి.. మీకు థైరాయిడ్ సమస్య ఉందే.. మీ చూపుడు వేలు, బొటనవేలు మధ్య కనెక్టింగ్ పాయింట్ దగ్గర నెమ్మది నొక్కండి. మీ రెండు చేతులపై 20-50 సార్లు రిపీట్ చేయాలి. ప్రతి రోజూ దీన్ని ప్రాక్టిస్ చేస్తే థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుంది. దీనితో పాటు అనులోమ-విలోమ ప్రాణాయామం, ఉజ్జయి ప్రాణాయామం ప్రాక్టిస్ చేయండి.

ప్రశాంతంగా నిద్రపోండి.. థైరాయిడ్‌తో బాధపడేవారికి గాఢనిద్ర కొషంధర పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మంచి నిద్ర కాలేయాన్ని డీటాక్స్ చేయడంలో సహాయపడుతుంది, ఇది థైరాయిడ్ హార్మోన్లను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది.

ఈ ఆహారాలు వద్దు..

సోయా ఆహారాలు: టోఫు, టేంపే, ఎడామామ్. కొన్ని కూరగాయలు: క్యాబేజీ, బ్రోకలీ, కాలే, కాలీఫ్లవర్, పాలకూర. పండ్లు, దుంపలు: చిలగడదుంపలు, కాసావా, పీచెస్, స్ట్రాబెర్రీలు. గింజలు, విత్తనాలు: మిల్లెట్, పైన్ గింజలు, వేరుశెనగ.

ఎముకలు బలంగా ఉండాలంటే సి విటమిన్లు తీసుకోవాలి



శరీరం ఫిట్ అండ్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే ముందు ఎముకలు బలంగా ఉండాలి. బలవర్ధకమైన ఆహార పదార్థాలు తిన్నప్పుడే ఎముకలు పటిష్టంగా, బలంగా ఉంటాయి. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో ఉండే కొన్ని విటమిన్లు ఎముకల్ని పటిష్టం చేస్తాయి.

శరీరం ఎదుగుదల, ఆరోగ్యం, ఎముకలు పటిష్టంగా ఉండటం అనేది రోజూ తినే ఆహారాన్ని బట్టి ఉంటుంది. హెల్తీ ఫుడ్ అనేవి శరీరాన్ని ఫిట్ అండ్ హెల్తీగా ఉంచుతాయి. దీనికోసం పోషక పదార్థాలు అధికంగా ఉండే పదార్థాలు అంటే బలవర్ధకమైన ఆహారమే ఎక్కువగా తీసుకోవాలి. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, అయిలీ ఫుడ్ రుచికరంగా ఉంటాయి కానీ బలవర్ధకం కావు. బలవర్ధకమైన ఆహారమంటే రోజు డైట్‌లో పండ్లు, తాజా కూరగాయలు ఉండేట్లు చూసుకోవాలి. శరీరంలో ఎముకలు బలంగా లేకపోతే వివిధ రకాల సమస్యలు ఏర్పడతాయి. ఎముకలు బలంగా ఉండాలంటే ముఖ్యంగా కావల్సింది కాల్షియం. కొన్ని రకాల విటమిన్లు కూడా ఎముకల్ని పటిష్టంగా మార్చేందుకు దోహదపడతాయి.

విటమిన్ సితో ఎముకలు పటిష్టంగా ఉండటమే కాకుండా ఇమ్యూనిటీ బలోపేతమౌతుంది. అందుకే ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు విటమిన్ సి తీసుకోవడం మంచి పద్ధతి. దీనికోసం విటమిన్ సి అధికంగా ఉండే ఉసిరి, బొప్పాయి, ఆరెంజ్, నిమ్మ వంటివి తీసుకోవాలి. ఈ పండ్లు తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారడమే కాకుండా ఎముకలకు సంబంధించిన సమస్యలు దూరమౌతాయి. విటమిన్ డి లోపముంటే ఎముకలు బలహీనమైపోతాయి.

శరీరంలో విటమిన్ డి లోపముంటే ఎముకల్లో తీవ్రమైన నొప్పి, సమస్యలు ఎదురౌతాయి. సూర్యరశ్మి కిరణాల ద్వారా విటమిన్ డి సమృద్ధిగా లభిస్తుంది.

డయాబెటిస్‌కు ఆయుర్వేద మెడిసిన్

లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువవుతున్నాయి. వాటిలో డాయాబెటిస్ ఒకటి. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ ఉంచుకోకపోతే గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి ప్రాబ్లమ్స్, నాడీ వ్యవస్థలో లోపం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రించడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు 'BGR-34' అనే ఆయుర్వేద ఔషధం కనుగొన్నారు. ధీర్ఘకాలికంగా డయాబెటిస్‌తో బాధపడేవారికి, అధిక బరువు సమస్య ఉన్నవారికి ఈ మెడిసిన్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యుల బృందం వెల్లడించింది. ఈ ఔషధం జీవక్రియను మెరుగుపరచి అధిక బరువు సమస్యను దూరం చేస్తుందని స్పష్టం చేశారు.

దీనికి మూడేళ్ల సమయం పట్టిందని బృందం వెల్లడించింది. కేవలం BGR-34 మెడిసిన్ వాడితే ప్రభావవంతంగా పనిచేస్తుందా? వేరే అలోపతి మెడిసిన్స్ కాంబినేషన్‌లోనూ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందా? దాని ప్రభావం ఏ మేరకు ఉంది? అనే అంశాలపై ఈ పరిశోధన జరిగింది. ఈ అధ్యయనం రిజల్ట్ చాలా ఆశ్చర్యంగా ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. కేవలం శరీర బరువు తగ్గించడమే కాకుండా, హార్మోనల్ ప్రాబ్లెమ్స్‌ను మాడ్యులేట్ చేసి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్‌ను తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తుందని గుర్తించారు.

బ్రెగ్జిజరైడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది.. ఈ ఔషధం హార్మోన్ ప్రాబ్లెమ్, లిపిడ్ ప్రాబ్లెమ్, బ్రెగ్జిజరైడ్ స్థాయిని కూడా నియంత్రిస్తుందని అధ్యయనంలో గుర్తించారు. లెప్టిన్ మార్కును కూడా తగ్గిస్తుంది. బ్రెగ్జిజరైడ్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. కంట్రోల్ లిపిడ్ ప్రాబ్లెమ్ గుండె జబ్బులను దూరంగా ఉంచుతుంది. అయితే హార్మోన్ల ప్రాబ్లెమ్‌లో ఆటంకాలు నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.

మూడు నెలల్లో కంట్రోల్‌లో ఉంటుంది.. మూడు నెలల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని గుర్తించింది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు డయాబెటిస్ లక్షణాలతో పోరాడతాయని స్పష్టం చేసింది.

ఏ మూలికలతో తయారు చేశారు..

BGR-34 ఆయుర్వేద ఔషధం తయారు చేయడానికి అనేక మూలికలను వినియోగించారు. దీని తయారీలో తిప్పతీగ, విజయ్‌సార్, ధరుహరిద్రా, మంజిష్ట వంటి మూలికలు వాడారు.

వైట్ రైస్ బదులుగా రాత్రుళ్లు చపాతీలు తింటున్నారా?

బరువును నియంత్రణలో ఉంచేందుకు, బాడీని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఇటీవల చాలామంది రాత్రివేళల్లో వైట్ రైస్‌కు బదులుగా చపాతీలు తింటుంటారు. అయితే బరువును కంట్రోల్‌లో పెట్టుకునేందుకు ఇలా ఉన్నఫలంగా రాత్రి వేళల్లో వైట్ రైస్ మానేయడం మంచిది కాదని డాక్టర్లు అంటున్నారు. డైట్‌లో భాగంగా ఒక పూట మొత్తంగా రైస్ మానేయడం కంటే.. అన్నం తక్కువ తీసుకుని.. ఆ స్థానంలో చపాతీలు తినాలని సూచన.

ఇదిలా ఉంటే.. రాత్రుళ్ల వేడివేడిగా చపాతీలు వేసుకుని తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే అప్పటికప్పుడు చేసిన చపాతీల్లో నూనె కంటెంట్ తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా ఎక్కువ సేపు నిల్వ ఉండే ఆహార పదార్థాలలో పోషకాలు అంతమైపోతాయి.

అయితే చపాతీలు, రోటీలు ఎంత ఎక్కువ సేపు నిల్వ ఉంటే ఆరోగ్యానికి అంత మంచిదని డాక్టర్లు తెలిపారు. అందుకే రాత్రిపూట నిల్వ ఉంచిన చపాతీలు తినాలని.. అలా తినడం వల్ల బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు దరికి చేరవని వైద్య నిపుణులు అంటున్నారు. మరోవైపు రక్త హీనతతో బాధపడుతున్న వారికి కూడా చపాతీలు తినడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందట.

రోజూ మొబైల్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా..?

ఈ మధ్యకాలంలో ఫేస్‌బుక్‌లో ఒక పోస్ట్ వైరల్ అవుతుంది. రోజు సెల్‌ఫోన్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ వచ్చే రిస్క్ 40 పెరుగుతుందని ఓ పోస్ట్ పెట్టారు. యాంటీ రేడియేషన్ గ్యాడ్జెట్స్ అమ్మే ఈఎంఎఫ్ ప్రొటెక్ట్ సంస్థ ఈ పోస్ట్ క్రియేట్ చేసింది.. ఆ పోస్టును సమర్థిస్తూ.. ఫేస్‌బుక్‌లో మరికొన్ని పోస్టులు కూడా పెడుతున్నారు. అసలు ఈ పోస్ట్‌లో ఎంత నిజం ఉంది. ఫాస్ట్ వాడితే..

బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి..?

ట్యూమర్ అంటే.. నియంత్రణ లేకుండా, అసాధారణంగా కణాలు పెరిగిపోవటం. ఇవన్నీ ఒక ముద్దలా తయారవుతుంటాయి. సాధారణంగా మన శరీరంలో కణాలు ఒక దశకు వచ్చాక చనిపోతాయి. వీటిని భర్తీ చేయడానికి, కొత్త కణాలు పుడతాయి. కొన్నిసార్లు ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. పాత, దెబ్బతిన్న సెల్స్ మరణించకపోయినా వాటి స్థానంలో కొత్త కణాలు పుట్టుకొస్తుంటాయి. ఇవే ఒకదగ్గర పోగుపడుతూ చివరికి ట్యూమర్‌లా మారతాయి. బ్రెయిన్‌లోనూ ట్యూమర్ రావచ్చు. దీన్నే బ్రెయిన్ ట్యూమర్ అంటారు. మెదడు కణితులు అక్కడే పుట్టుకురావొచ్చు (ప్రైమరీ). కొన్ని కణితులు ఇతర అవయవాల నుంచి వచ్చి మెదడులో ప్రవేశించవచ్చు (సెకండరీ). వీటినే బ్రెయిన్ మెటాస్టాటిస్ ట్యూమర్లని అంటారు. బ్రెయిన్ ట్యూమర్ ఉంటే తలనొప్పితో పాటు వాంతులూ వస్తాయి. వికారం అధికంగా ఉంటుంది. ఫిట్స్, కాళ్లు, చేతులు బలహీనంగా ఉండటం, చూపు మందగించడంతో పాటు వినికిడి సమస్య కూడా ఏర్పడుతుంది.



సెల్ ఫోన్ రేడియేషన్, బ్రెయిన్ ట్యూమర్‌కు లింక్ ఉందా..?

దీనికి కచ్చితమైన ఆధారాలు లేవు. సెల్‌ఫోన్ రేడియేషన్ బహుశా క్యాన్సర్ కారకం అని2011లో ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది. బ్రెయిన్ క్యాన్సర్, సెల్ ఫోన్ వాడకంపై పరిశోధనలు చేయడానికి ఎన్నో సవాళ్లు ఉన్నాయని వర్కింగ్ గ్రూప్ శాస్త్రవేత్తలు అంటున్నారు. సెల్ ఫోన్ వాడకం, బ్రెయిన్ ట్యూమర్ మధ్య సంబంధం ఉందా, లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఎన్నో అధ్యయనాలు జరిగాయి. ఏటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.. డానిష్ రీసెర్చ్, కోహెర్ట్ స్టడీ, మిలియన్ ఉమెన్స్ స్టడీ, ఇంటర్‌ఫోన్ స్టడీస్ గురించి. ఈ అధ్యయనాలలో సెల్ ఫోన్ రేడియేషన్.. బ్రెయిన్ ట్యూమర్‌కు కారణం అవుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేకపోయాయి.

సెల్ ఫోన్ రేడియేషన్ మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేదు. కొత్తగా గుర్తించిన ఆరోగ్య ప్రమాదాలపై యూరోపియన్ కమీషన్ 2015 నియమించిన శాస్త్రీయ కమిటీ కూడా రేడియోఫ్రీక్వెన్సీ ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్‌కు ఎఫెక్ట్ అయితే.. బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరగదని స్పష్టం చేసింది. సెల్‌ఫోన్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరుగుతుందని ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడిస్తున్నారు.

ఏం తింటున్నామని కాదు..ఎలా తింటున్నామన్నదే ముఖ్యం

బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడే వారు ప్రతి ఒక్క గింజను లెక్కించి తింటారు. ప్రజలు బరువు తగ్గడం పట్ల చాలా నిమగ్నమై ఉంటారు. వారు ప్రతి ఒక్క బైట్‌లోని క్యాలరీల సంఖ్యను లెక్కిస్తూనే ఉంటారు. ఆహారంలో తక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల బరువు తగ్గడం ప్రభావవంతంగా ఉంటుందనేది నిజం, కానీ మీరు తినడం, త్రాగడం మానేయాలని దీని అర్థం కాదు. పోషకాహార నిపుణుడు భక్తి కపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో బరువు పెరగడానికి కేలరీలు కారణమని రాశారు. తక్కువ కేలరీల తీసుకోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వివిధ ఆహారాల వినియోగం ఆకలి, హార్మోన్లపై వేర్వేరు ప్రభావాలను కలిగి ఉంటుంది. అన్ని ఆహారాలలో ఒకే కేలరీలు ఉండవు. నిజం చెప్పాలంటే మీరు కూడా కేలరీలను లెక్కించే బదులు, బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక పద్ధతులను అనుసరించవచ్చు.

కేలరీలను లెక్కించకుండా కొన్ని సులభమైన పద్ధతులను అనుసరించడం ద్వారా మీరు బరువును తగ్గించుకోవచ్చు. ఈ పద్ధతులు హార్మోన్లను ఆప్టిమైజ్ చేస్తాయి, ఆకలిని అణచివేస్తాయి. జీవక్రియను పెంచుతాయి. నిపుణులు మీరు మీ కేలరీలను పెద్దగా పర్యవేక్షించాల్సిన అవసరం లేని మూడు మార్గాలను సూచిస్తున్నారు.

ప్లేట్‌ను ఇలా సిద్ధం చేయండి: మీరు బరువును నియంత్రించాలనుకుంటే, ప్లేట్‌లో పూర్తి పోషకాలను చేర్చుకోండి. ప్లేట్‌లో ఒక సర్వింగ్ ప్రోటీన్, ఒక సర్వింగ్ పిండి పదార్థాలు, ఒక సర్వింగ్ కూరగాయలు, తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారంను సిద్ధం చేసుకోండి. ప్లేట్‌లో ఈ పోషకాలన్నీ తింటూ.. మంచి ఆహారం తీసుకుంటే మీ బరువు అదుపులో ఉంటుంది.

నెమ్మదిగా తినండి.. కడుపు నిండిన వెంటనే ఆపివేయండి: నిపుణుల అభిప్రాయం ప్రకారం, బరువు తగ్గాలనుకునే వారు ఆహారాన్ని కనీసం 10 సార్లు నమిలి తినాలి. ప్లేట్ నిండుగా ఉంది కాబట్టి మీరు తినాలి అని ఆలోచించడం మానేయండి. కడుపు నిండిన తర్వాత కూడా ఎక్కువ తింటే స్థూలకాయం పెరుగుతుంది.

సాధారణ మార్పులు చేయండి, బరువు నియంత్రణలో ఉంచుండి: మీ ఆహారంలో కొన్ని సాధారణ మార్పులు చేయడం ద్వారా, మీరు మీ బరువును సులభంగా నియంత్రించవచ్చు. నిపుణులు సాధారణంగా తీసుకునే కొన్ని ఆహారాలను తక్కువ కేలరీల ఆహారాలుగా మార్చాలని సూచిస్తున్నారు. మీరు చిన్న సేర్వింగ్స్ ఆహారాన్ని తీసుకుంటారు.

విద్యార్థులకు విజ్ఞానం

▶ DCGI నుండి అనుమతి పొందిన భారతదేశపు మొట్టమొదటి Omicron వేరియంట్ mRNA వ్యాక్సిన్ GEN-COVAC-OMని ఇటీవల ఎవరు తయారు చేశారు ? - జెనోవా బయోఫార్మాస్యూటికల్స్

▶ ఇటీవల భారత రక్షణ మంత్రి 'INS కిర్పాన్' ను ఏ దేశానికి బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారు ? - వియత్నాం

▶ అలహాబాద్ మరియు ఢిల్లీ హైకోర్టుల ప్రకారం, రాజ్యాంగంలోని నిబంధనలు మార్చుకునే పేరు హక్కు పౌరులకు ఉంది ? - ఆర్టికల్ 21

▶ ఇటీవల ఫిన్‌లాండ్ పార్లమెంటు దేశానికి కొత్త ప్రధానమంత్రిగా ఎవరు ఎన్నికయ్యారు ? - పీటెరి ఓర్పో

▶ తమ దేశంలో పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి యోగాను ఉపయోగించిన మొదటి ఐరోపా ప్రభుత్వం ఏది ? - ఒమన్

▶ అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ఏ ఎడిషన్ 21 జూన్ 2023న నిర్వహించబడుతుంది ? - 9వ

▶ ఇటీవల SpaceX ఏ దేశానికి చెందిన 'SATRIA-1' కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించింది ? - ఇండోనేషియా

▶ ప్రపంచవ్యాప్తంగా జీరో గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్ట్‌ల కింద అత్యధిక సంఖ్యలో LEED నెట్ జీరో సర్టిఫికేషన్‌లను సాధించిన అగ్ర దేశం ఏది ? - భారతదేశం

▶ స్థానిక ప్రచురణకర్తలకు సహాయం చేయడానికి ఇటీవల 'భారతీయ భాషా కార్యక్రమం'ని ఎవరు ప్రారంభించారు ? - Google 9701713795

▶ ఏ భారతీయ విమానయాన సంస్థ ఎయిర్‌బస్ నుండి 500 విమానాలను కొనుగోలు చేస్తుంది ? - ఇండిగో

▶ ప్రభుత్వ అధికారుల నైపుణ్యాలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏ కార్యక్రమాన్ని ప్రారంభించింది ? - దక్షత

▶ 'ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జగన్నాథుని రథయాత్ర' ఇటీవల ఎక్కడ ప్రారంభమైంది ? - ఒడిషా

▶ ఇటీవల RAW యొక్క కొత్త చీఫ్‌గా ఎవరు నియమితులయ్యారు ? - రవి సిన్హా

▶ G20 టూరిజం వర్కింగ్ గ్రూప్ యొక్క చివరి సమావేశం ఇటీవల ఎక్కడ జరిగింది ? - గోవా

▶ ఇటీవలి ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ ఫెన్సర్ ఎవరు ? - భవానీ దేవి

▶ ఇటీవల మొదటి UNESCO-AI ఫోరమ్ అంతర్జాతీయ బహుమతిని ఎవరు పొందారు ? - డాక్టర్ పెడెరికో ఏరియల్, ప్రొఫెసర్ అబ్దుల్ ఆతంగానా, ప్రొఫెసర్ కియామిపు

▶ ఇటీవల వార్తల్లో ఉన్న ప్రైవేట్ మిలిటరీ గ్రూప్ 'వాగ్నర్' ఏ దేశానికి సంబంధించినది ? - రష్యా

▶ ప్రపంచ MSME దినోత్సవం 2023ని ఇటీవల ఎప్పుడు జరుపుకున్నారు ? - 27 జూన్

▶ ఇటీవల ఫార్చ్యూన్ యొక్క 50 అత్యంత ప్రభావంతమైన CMOల జాబితాలో టాప్-10లో ఏ భారతీయ కంపెనీ CMO స్థానం పొందింది ? - టాటా గ్రూప్

▶ భారత వైమానిక దళం ఇటీవల 'రణవిజయ్' వ్యాయామాన్ని ఎక్కడ నిర్వహించింది ? - ప్రయాగ్‌రాజ్.

మల్యాపురం సీఐకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు

గాజువాక, (విశాఖ సమాచారం): మల్యాపురం పోలీస్టేషన్ సీఐగా భాధ్యతలు చేపట్టిన జడీ బాబుకు గురువారం 40వ వార్డ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు తదితరులు సీఐ జడీ బాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గత సీఐ లూధర్ బాబు , గంటా వర్మ , పెంట్ల బాలకృష్ణ , ఎం.సురేష్, సూర్యనారాయణ, గంటా జగన్, క్రిను తదితరులు పాల్గొన్నారు.

గురువారం విశాఖ నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గారిని మర్యాదపూర్వకంగా కలిసి 40వ వార్డులో ఉన్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేసి వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు కోరారు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారం)

అదాని గంగవరం పోర్ట్ యాజమాన్యం దుర్మార్గాన్ని ఖండించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): అదాని గంగవరం పోర్టు యాజమాన్యం దుర్మార్గాన్ని ఖండించండి అని స్టీల్ సిటయియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిటయియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట పరిపాలన ఎదుట గంగవరం పోర్టు కార్మికుల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా సంఘీభావం తెలియజేశారు.

ఈ ధర్నా సుద్దేశించి స్టీల్ సిటయియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ గంగవరం పోర్ట్ లోని కార్మికులపై యాజమాన్యం అనేక విధాల నిర్బంధాలను ప్రదర్శిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారికి విన్నవించుకున్న, రాజకీయ పార్టీలు చర్చలు జరిపిన వారి ఆదేశాలను, వారి సూచనలను కూడా గంగవరం పోర్ట్ యాజమాన్యం అమలు చేయకుండా నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. కనుక ఈ దుర్మార్గ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతికేటించాల్సిన పరిస్థితి ప్రతి ఒక్క కార్మికులపై ఉందని ఆయన అన్నారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మికులకు సంఘీభావంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టీల్ సిటయియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ గంగవరం ప్రజలు తమ ఉపాధిని, సముద్రాన్ని,నివాసాన్ని పోర్ట్ కోసం త్యాగం చేశారని వారి త్యాగాలను నేడు యాజమాన్యం అపహస్యం చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికుల హక్కుగా ఉన్న కనీస వేతనం అడిగితే వారిపై చర్యలు చేపట్టి వారిని విధులు నుంచి బహిష్కరించడం దుర్మార్గమని ఆయన వివరించారు. ఇది అదాని కంపెనీ కావడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాల అండగా ఉండడంతో పోలీసులతో బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. యాజమాన్యం మొండి వైఖరికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యమై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టీల్ సిటయియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ జి పి ఎల్, జిపిఎస్ కార్మికులుగా గడచిన 14 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు కేవలం 13 వేల రూపాయలు నుండి 16600 వరకు, గడచిన ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు 9000 నుండి 9700 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని ఆయన వివరించారు. ఈ సంవత్సరంలో రెండు వేల కోట్ల టర్నోవర్ లో 700 కోట్ల రూపాయలు నికర లాభాలు వచ్చాయని కానీ కనీస వేతనాలను అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. కార్మిక ఉద్యమాలపై పోలీసు నిర్బంధాలను ఉపయోగించి అణచివేయడం దుర్మార్గమని దీనికి వ్యతిరేకంగా ప్రతి ఒక్క కార్మికుడు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిటయియు నాయకులు పి త్రినివాసరాజు, బి అప్పారావు, కె గంగాధర్, కృష్ణమూర్తి, పవన కుమార్, కె సత్యనారాయణ, వీరస్వామి, మోహిద్దిన్, వి మురళి తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు కార్మికులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం ద్వారా మూడు లక్షల 50వేల సర్టిఫికెట్లు జారీ

అనకాపల్లి, (విశాఖ సమాచారం): జగనన్న సురక్ష పథకం ద్వారా ఇప్పటివరకు 30 లక్షల 50 వేలు సర్టిఫికెట్లు జారీ చేశారని వైసిపా అనకాపల్లి పార్లమెంటు పరిశీలకుడు దాడి రత్నాకర్ అన్నారు. జీవిఎంసీ 81వ వార్డు పరిధిలోని 18, 20 సచివాలయాల్లో కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమం ద్వారా గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందని వాటి పరిష్కారంగా అధికారులే ప్రజల వద్దకు వచ్చే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క ఎటువంటి సమస్యలైనా నేరుగా పరిష్కార మార్గాలు చూపించడానికి ఎంతటి తీరికలేని అధికారులైన ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలకు పరిష్కారాలు చూపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలైన ఆరోగ్యశ్రీ, జగనన్న విద్యా కానుక, విద్యా దీవెన, సైతు భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కార్పొరేట్ హాస్పిటల్లో ఖరీదైన వైద్యం చేయించుకోగలుగుతున్నారని దీనికయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వ భరిస్తున్నదని అన్నారు. ఒకవేళ ఎవరైనా పెద్ద మొత్తంలో హాస్పిటల్ ఖర్చు అయినట్లయితే దానిని సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చెక్కుల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. జగనన్న విద్యా కానుక ద్వారా రాష్ట్రంలో బడికి వెళ్లే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ఇవే కాకుండా ఏ విద్యార్థులైన విదేశాల్లో విద్యను అభ్యసించాలంటే జగనన్న విదేశీ విద్య ద్వారా ఆర్థిక సహాయం అందించబడుతున్నదని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జీవీఎంసీ కమిషనర్ వెంకటరమణ, డిప్యూటీ కాంసిల్టర్ శ్రీరామ్ మూర్తి, ఆర్.ఐ ముర్ర శేఖర్, కొణతాల ముతీకృష్ణ, పీలా శ్యామ్, దాడి ఈశ్వరరావు,కోటిపల్లి జేజి బాబు, విల్లూరి ప్రసాద్, సూరి శెట్టి భాను, కొరుబిల్లి ఆంధ్ర,

సిహెచ్ ధనుంజయ్, దాడి గోపి, పీలా సొంబాబు, ముద్దాల భీమేష్, యల్లపు శ్రీనివాస్, కొణతాల పరదేశి నాయుడు, సూరిశెట్టి శివాజి, కోటిపల్లి క్రిను, పెతకంశెట్టి గోపి, మల్ల పద్మ, కొణతాల గోవింద్, కాండ్రేగుల వెంకట సాంబశివరావు,దాడి జగ్గారావు, దాడి గిరి, తదితరులు పాల్గొన్నారు.

కొల్లి రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన జీసీ నేతలు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): మాజీ మంత్రి బీసీ వెంకటేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లిరవీంద్ర శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఆ కొల్లి రవీంద్ర నిరాహార దీక్ష తెలుగుదేశం పార్టీ బిసి గవర సాధికార కన్వీనర్ మల్ల సురేంద్ర , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిభీమర శెట్టి శ్రీనివారరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మళ్లసురేంద్ర అనకాపల్లిలో చేపడుతున్న బీసీ కార్యక్రమాల గురించి వివరించి భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రాజమండ్రి నారాయణరావు గారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు ప్రసాద్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు విశాఖ పార్లమెంటరీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధ త్రినాథ్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మన విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ముద్రించిన కరపత్రాల పంపిణీ

హకుంపేట: గురువారం ఏపీ అదివాసి కాంగ్రెస్ వైర్ పర్సన్ పాచిపెంట శాంత కుమారి ఆదేశాల మేరకు హకుంపేట మండలము తీగల వలస పంచాయతీ పంతల చింత గ్రామములో . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వలన నిత్యవసర సరుకులు ధరలు భారీగా పెరిగిపోయింది నిరుద్యోగం బాగా పెరిగింది ఆర్థిక సంక్షోభంలో గిరిజనులు ఇబ్బంది పడుతున్నామని బిజెపి పార్టీ, వైసిపి పార్టీ విధానాలను ఎండగడుతూ రాష్ట్రం గిరిజనులకు అన్యాయం చేస్తూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం. బోయా,బెంతు ఒరియా బీసీ,ఏ కులస్తులను గిరిజనుల జాబితాలో కలపడానికి తీర్మానం చేసింది.జి. ఓ. నెంబర్ 3 రద్దు ఐ నాలుగు సంవత్సరాలు గడుస్తున్న. సుప్రీంకోర్టులో రివిజిటిషన్ దాఖలు చేయకుండా వైసిపి రాష్ట్ర ప్రభుత్వము గిరిజనులకు అన్యాయం చెస్తుంది అక్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లులను రెమెన్యూ వాల్ చేయకపోవడం. వలన రాష్ట్రంలో సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు మరణించడం చాలా దురదృష్టకరము. వైసీపీ పార్టీ వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు దీనిపైన నోరు మెదపకుండా ఉండడం ఎంతవరకు సమంజసమని గిరిజనులు మేలుకోవాలని శ్రీమతి శాంతకుమారి. గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన సుమారు 25 సమస్యలతో ముద్రించిన కరపత్రాలను పంచుతూ యువతీ యువకులకు వైసీపీ పార్టీ వలన గిరిజనులు చాలా మోసపోతున్నాము అన్యాయానికి గురి అవుచున్నాము ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని మేల్కొవాలని. రాబోయే రోజుల్లో వైసిపి పార్టీకి ఓటు వేస్తే గిరిజనులు అధోగతి పాలవుతామని ఈ సందర్భంగా శ్రీమతి సిదరి రాధా లక్ష్మి మాట్లాడుతూ ఇల్లు పట్టాలు ఇచ్చి ఉన్న వారికి ఇల్లులు ప్రభుత్వం కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు 1/70 చట్టానికి వైసిపి నాయకులు వెన్నుపోటు పొడుస్తూ వ్యతిరేకంగా హకుంపేట మండలంలో భారీ అక్రమ కట్టడాలు బినామీలు చేపడుతున్నప్పటికి. ప్రభుత్వ అధికారులు వైసీపీ ప్రజా ప్రతినిధులు. ఎటువంటి చర్య తీసుకోకుండా గిరిజన హక్కులు చట్టాన్ని భంగం కలిగిస్తున్నారని. గిరిజనుల హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని గ్రామస్తులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సీదరి లింగన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరి చిట్టిబాబు పాంగి జగ్గారావు సీదరి మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొంగ పాలెంలో జీటీ రోడ్ పనులు పరిశీలన

గాజువాక, (విశాఖ సమాచారం): గాజువాక నియోజకవర్గం 64 వార్డు కొంగ పాలెం గ్రామంలో డ్రైన్ టు డ్రైన్ బీటు రోడ్డుకు గత నెలలో శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది.

ఆ యొక్క బీటు రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా శాసనసభ్యులు నాగిరెడ్డి ఆదేశాల మేరకు వార్డు ఇన్చార్జ్ రోడ్డు నాణ్యతను పర్యవేక్షించడం జరిగింది. రోడ్డు నాణ్యతలో ఎటువంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తగా పని చేయాలని కాంట్రాక్టర్ కు కోరారు.

ఈ కార్యక్రమంలో కొంగ పాలెం గ్రామ వైసిపి నాయకులు ధర్మాల హరీష్ నక్క వెంకటరమణ మద్ది ప్రసాద్ రెడ్డి కాకి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌ఫోనుకు బానిసై మతితప్పిన బాలుడు

ఈ రోజుల్లో ఏ ఇంట చూసినా పసిపిల్లల చేతుల్లో స్మార్ట్‌ఫోన్లు కనిపిస్తున్నాయి. ఇవ్వకపోతే మారాం చేసి మరీ తల్లిదండ్రుల నుంచి తీసుకొంటున్నారు. కాస్త ఎదిగిన పిల్లలు ప్లేస్టోర్ల నుంచి వివిధ రకాల ఆటలు ఇన్‌స్టాల్ చేసి ఆడుతూ చాలా సమయం వాటితోనే గడుపుతున్నారు. ఇలా స్మార్ట్‌ఫోన్లకు బానిసైన పిల్లల్లో కొందరు అరుదైన వ్యాధుల బారినపడుతున్నారు. రాజస్థాన్‌లో అల్వార్‌కు చెందిన దాదాపు పదేళ్ల బాలుడు మతిస్థిమితం కోల్పోయాడు. ఇతనికి ప్రత్యేక పాఠశాలలోని నిపుణుల సాయంతో చికిత్స అందిస్తున్నారు. ఈ బాలుడు ఎక్కువ సమయం ఫ్రీఫైర్ ఆటలోనే గడిపేవాడని తల్లిదండ్రులు తెలిపారు. ఇలా ఆడుతూ ఓసారి ఓడిపోయాడు. దాన్ని తట్టుకోలేక మతిస్థిమితం కోల్పోయాడు. ప్రత్యేకంగా భౌతిక ఆటలు ఆడిస్తూ, అతడికి నయం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఆ పాఠశాలలోని భవానీశర్మ తెలిపారు.

ఫార్మా రామ్‌కి కాలుష్య కోరల్లో ప్రజలు

పరవాడ, (విశాఖ సమాచారం): పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో రాంకీ యాజమాన్యం సిఈటిపి ద్వారా చిమ్నీల్లో తీవ్రమైన కాలుష్యాన్ని బుధవారం రాత్రి 9 గంటల నుండి 2 గంటల వరకు తీవ్రమైన కాలుష్యాన్ని వెదజల్లె ముక్కుమంట ,కళ్ళు తిరగడం వికారం వంటి కాలుష్య కోరల్లో ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారు.దీంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు సిఈటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ ఫోన్ ద్వారా ఈ ఈ కు ఫిర్యాదు చెయ్యగా తక్షణమే స్పందించి రాత్రి 12 గంటల సమయంలో మిషన్ తో పరీక్షలు నిర్వహించి కాలుష్యం వెలువడినట్లు నిర్ధారించారు.

స్థానిక పరీక్షలతో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం కాలుష్యం సిమ్నీల్ ద్వారా వదలడమే కాకుండా సమీపంలో ఉన్న ఊరచెరువులోకి రసాయనిక వ్యర్థ జలాలను విడిచిపెడుతుండని దీనివల్ల భూగర్భ జలాలు నానం అవుతున్నాయని నూతనంగా తవ్విన చెరువు వల్ల మరింత కాలుష్యం పెరిగే అవకాశం ఉందని వెంటనే చెరువుమూసి వేయాలని కాలుష్యం అరికట్టాలని రాంకీ యాజమాన్యం పైచెర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు లేని పక్షంలో రాంకీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

వైఎస్ జగన్‌కి పాలాభిషేకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి భూమిలేని దళిత, బడుగు బలహీన వర్గాల చెందిన 46,935 మంది కి 54,129.45 ఎకరాల భూ పంపిణీ కొరకు క్యాబినెట్ ఆమోదం పొందిన సందర్భంగా రాష్ట్ర యస్ సి విభాగం అధ్యక్షులు జూపూడి ప్రభాకరరావు ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , జోనల్ ఎస్సి విభాగం ఇంచార్జ్‌లు అల్లంపల్లి రాజా బాబు, కంబాల నందీప్ అనుబంధ విభాగాల అధ్యక్షులు అడ్డాల కృపా జ్యోతి, బొండా ఉమామహేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, చక్కర శేఖర్, దాసరి రమేష్, నల్లా రవికుమార్, జార్జ్ నాని, పీలా ప్రేమ కుమార్, పార్వతి మరియు దళితులు, మహిళలు పాల్గొన్నారు.

సురక్షకార్యక్రమంలో 1325 సర్టిఫికెట్లు పంపిణీ

గురువారం ఉదయం మల్లేల గ్రామ సచివాలయము నందు 11 రకాల సర్వీసులను గ్రామ ప్రజలకు అంద చేయుటలో భాగంగా ఈరోజు క్యాంప్ కార్యక్రమము నిర్వహించి 1325 కి పైగా సర్టిఫికెట్లను అందచేయడమైనది. స్పెషల్ ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసి ఇప్పటివరకు 18 ఆధార్ సర్వీసులు గ్రామ ప్రజలకు అందచేయడమైనది.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గద్దల.భారతి గారు, గ్రామ సర్పంచ్ వంగూరు.మరియమ్మ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి పీవీఎస్. నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్.జ.వెంకటేశ్వర రావు, PACS వైస్ చైర్మన్ కలకొండ.రవి కుమార్, ఎంపిటిసి సభ్యులు పల్లపు.లక్ష్మి , ఉప సర్పంచ్ కలకొండ.సువర్చల, సచివాలయ కన్వీనర్ వంగురు కిషోర్, పంచాయతీ కార్యదర్శి ఆర్.రమేష్ , గ్రామ నాయకులు,గృహ సారథులు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది , గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

తప్పిదాలు జరగకుండా రీ-సర్వే వివరాలను నమోదు చేయాలి

విజయనగరం: అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ - సర్వే ప్రక్రియలో వివరాల నమోదులో అధికారులు, సిబ్బంది జాగురూకత వహించాలని, తప్పిదాలు జరగకుండా వివరాలు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. గురువారం బొండపల్లిలో పర్యటించిన ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. సర్వేయర్, వీఆర్వో, తహశీల్దార్ లాగిన్లలో పెండింగ్ నివేదికలను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకొని మరింత పురోగతి సాధించాలని ఆదేశించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఈ క్రమంలో రైతులకు పిత్తనాలను అందజేశారు. ఆయన వెంట స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వే విభాగపు అధికారులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ విద్యావ్యవస్థపై ఏపీ మంత్రి బొత్స కీలక వ్యాఖ్యలు

విజయవాడ: తెలంగాణ విద్యా వ్యవస్థపై ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల సందర్భంగా మంత్రి మాట్లాడారు.''ఏపీ విద్యా విధానాన్ని ఆస్ట్రేలి తెలంగాణతో పోల్చి చూడటం సరికాదు. అక్కడంతా చూచి రాతలు, కుంభకోణాలు రోజూ చూస్తున్నాం. ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేసుకోలేని దుస్థితి తెలంగాణది. మన విధానం మనది.. మన ఆలోచనలు మనవి'' అని బొత్స వ్యాఖ్యానించారు.

వాలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బొత్స స్పందించారు. అతని వ్యాఖ్యలపై ఎవరూ పట్టించుకోకుంటేనే మంచిదన్నారు. పాద్దు పొద్దున్నే మాకెందుకీ రచ్చ?అంటూ అసహనం వ్యక్తం చేశారు. వాలంటీర్ వ్యవస్థ ఎలా పుట్టిందో ముందు పవన్ తెలుసుకోవాలని బొత్స హితవుపలికారు. దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న వాలంటీర్ వ్యవస్థపై దుర్బుద్ధితో విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

14 వేలకే తమిళనాడు పుణ్యక్షేత్రాల దర్శనం

ఐఆర్‌సిటిసి ప్యాకేజీ

తమిళనాడులో ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రాలు అంటే వెంటనే గుర్తొచ్చేవి.. అరుణాచలం, శ్రీ రంగనాథస్వామి ఆలయం, మధుర మీనాక్షి అమ్మవారి ఆలయం. ఈ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని చాలామంది అనుకుంటుంటారు. సరిగా ప్లాన్ చేసుకోలేక కొందరు.. ప్రయాణ ఛార్జీల కారణంగా మరికొందరు వెనకడుగు వేస్తుంటారు. అయితే, తక్కువ ఖర్చుతో వెళ్లామనుకునే వారి కోసమే ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ 'దివ్య దర్శన యాత్ర' టూర్ ప్యాకేజీని తీసుకొచ్చింది. 8 రోజుల పాటు సాగే ఈ టూర్ వివరాలు

దివ్య దక్షిణ యాత్ర విత్ జ్యోతిర్లింగ పేరిట ఐఆర్‌సిటిసి ఈ టూరింగ్ ప్యాకేజీని తీసుకొచ్చింది. ఆగస్టు 9న ఈ యాత్ర ప్రారంభం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల గుండా ఈ రైలు ప్రయాణిస్తుంది. సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఈ రైలు ఎక్కొచ్చు. ప్రయాణం అనంతరం అయా రైల్వే స్టేషన్లలో దిగి వెనులుబాటు ఉంది. ఈ టూర్ మొత్తం ఎనిమిది రాత్రులు తొమ్మిది పగళ్లు కొనసాగుతుంది. టూరిస్ట్ ఏసీ, త్రీటైర్ ఏసీ, స్లీపర్ క్లాసుల్లో ప్రయాణానికి టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టికెట్ ధరలు రూ.14వేల నుంచి మొదలవుతాయి.

శ్రీ రంగనాథస్వామి ఆలయం

సికింద్రాబాద్‌లో మధ్యాహ్నం 12 గంటలకు రైలు బయల్దేరుతుంది.

రెండో రోజు ఉదయం 7 గంటలకు తిరుపణ్ణామలై చేరుకుంటారు. అక్కడ ప్రసిద్ధి చెందిన అరుణాచలం ఆలయాన్ని దర్శించుకుంటారు. తిరిగి రైల్వేస్టేషన్‌కు చేరుకొని మధురైకు పయనమవుతారు.

మూడో రోజు ఉదయం 8 గంటలకు మధురై చేరుకుంటారు. అక్కడ నుంచి బస్సులో రామేశ్వరం చేరుకుంటారు. ఆ ప్రాంతంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు. పీటి ప్రయాణ ఖర్చులను యాత్రికులే భరించాల్సి ఉంటుంది. ముందుగా ఏర్పాటు చేసిన హోటల్‌లో భోజనం ఉంటుంది. ఆ రోజు రాత్రి అక్కడే బస చేయాలి.

నాలుగో రోజు రామేశ్వరంలో మధ్యాహ్నం భోజనం ముగించుకొని మధురైకు ప్రయాణమవుతారు. సాయంత్రం మీనాక్షి అమ్మవారిని దర్శించుకొని షాపింగ్ చేసుకోవచ్చు. అనంతరం రైల్వే స్టేషన్‌కు చేరుకొని కన్యాకుమారి ప్రయాణమవుతారు.

ఐదో రోజు కన్యాకుమారిలోని ప్రకృతి అందాలను వీక్షించవచ్చు. వివేకానంద రాక్ మెమోరియల్, గాంధీ మండపం, అందమైన సూర్యాస్తమయాన్ని చూడవచ్చు. ఆ రోజు రాత్రి అక్కడే భోజనం చేసి సేదతీరాల్సి ఉంటుంది.

ఆరో రోజు ఉదయమే కన్యాకుమారి రైల్వేస్టేషన్ చేరుకొని తిరువనంతపురం (కొచ్చువేలి) బయల్దేరుతారు. అక్కడే అల్పాహారం ముగించుకుని అనంత పద్మనాభస్వామిని దర్శించుకొని కోవలం బీచ్ అందాలు వీక్షిస్తారు. తిరిగి కొచ్చువేలి రైల్వేస్టేషన్‌కు చేరుకొని తిరుచిరాపల్లికి ప్రయాణమవుతారు.

ఏడో రోజు ఉదయం 5 గంటలకు తిరుచిరాపల్లికి చేరుకుంటారు. ఉదయం శ్రీ రంగనాథస్వామి ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకొని మధ్యాహ్నం భోజనం ముగించుకుంటారు. అక్కడ నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంజావూర్ చేరుకొని బృహదీశ్వర దేవాలయాన్ని దర్శించుకుంటారు. అనంతరం తంజావూర్‌లో సికింద్రాబాద్ రైలు ఎక్కుతారు.

తొమ్మిదో రోజు ఉదయం 2:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకోవడంతో యాత్ర ముగుస్తుంది.

ప్యాకేజీ ఛార్జీలు..

ఎకానమీలో ఒక్కో టికెట్ ధర (ట్విన్, ట్రిపుల్ షేరింగ్) రూ.14,300బీ 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు అయితే రూ.13,300 చెల్లించాలి.

స్టాండర్డ్‌లో (ట్విన్, ట్రిపుల్ షేరింగ్) రూ.21,900బీ 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు అయితే రూ.20,800 చెల్లించాలి.

కంఫర్ట్‌లో (ట్విన్, ట్రిపుల్ షేరింగ్) రూ.28,500బీ 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు రూ.27,100 చెల్లించాలి.

పూడ్ ఐఆర్‌సిటిసిది..

ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అంతా రైల్వే సిబ్బందే చూసుకుంటారు.

ప్యాకేజీ బట్టి ప్రయాణానికి ఏసీ వాహనం సమకూరుస్తారు. యాత్రికులకు ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉంటుంది.

పర్యాటక ప్రదేశంలో ఎక్కడైనా ప్రవేశ రుసుములు ఉంటే మాత్రం వ్యక్తులే చెల్లించుకోవాలి.

త్రివేండ్రంలోని పద్మనాభ స్వామి ఆలయాన్ని దర్శించుకునే స్త్రీ, పురుషులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించాల్సి ఉంటుంది.

క్యాన్సిలేషన్ పాలసీ

ఒక వేళ ఏదైనా కారణం చేత 15 రోజుల ముందు టికెట్ క్యాన్సిల్ చేసుకుంటే ఒక్కో టికెట్‌కు రూ.250 క్యాన్సిలేషన్ ఛార్జీగా నిర్ణయించారు. అదే 8-14 రోజుల ముందు క్యాన్సిల్ చేసుకుంటే 25 శాతం, 4-7 రోజుల ముందు క్యాన్సిల్ చేసుకుంటే 50శాతం మీ టికెట్ ధర నుంచి మినహాయిస్తారు. అయితే ప్రయాణానికి నాలుగు రోజుల ముందు క్యాన్సిల్ చేస్తే ఎలాంటి తిరిగి చెల్లింపులూ ఉండవు.

మీడియాపై మోహన్‌బాబు ఆగ్రహం

హైదరాబాద్ : ప్రముఖ నటుడు మంచు మోహన్ బాబు షాద్ నగర్‌లో మీడియాపై కాసేపు చిందులు తొక్కారు. ఓ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఆయన గురువారం స్థానిక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చారు..

అయితే మోహన్ బాబు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక మీడియా ప్రతినిధులు కొందరు కవరేజ్‌కు వెళ్లారు. మీడియాను చూడగానే మోహన్ బాబు ఒక్కసారిగా ఫైర్ అయ్యారు.

'ఆ లోగోలు లాక్కొందయ్యా' అంటూ తన బౌన్సర్లకు సూచించారు. మీడియా ప్రతినిధులకు బుద్ధి లేదా? అంటూ తన నోటికి పని చెప్పారు. సీనియర్ నటుడైన మోహన్ బాబు తన ఆస్తికి సంబంధించి ఏలినామా కోసం వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం అందుతుంది. అయితే ఈ వ్యవహారం మీడియా దృష్టి పడకుండా ఆయన వ్యవహరించడంతో అక్కడ ఉన్నారు ఏం జరుగుతుందోనని చూస్తూ ఉండిపోయారు. మీడియాపై చిందులు తొక్కిన వ్యవహారం, బౌన్సర్లు అత్యుత్సాహం ప్రదర్శించిన తీరు చర్చాంశం అయింది..

డేంజర్‌గా యమునా నది.. కేజ్రీవాల్ ఇంటి సమీపంలోకి వరద నీరు

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో యమునా నది మహోగ్రరూపం దాల్చింది. భారీ వర్షాలకు ఎగువ నుంచి పెద్ద ఎత్తున నీటిని విడుదల చేస్తుండటంతో దిల్లీలోని పాత రైల్వే వంతెన వద్ద యమునా నది నీటి మట్టం ప్రమాదకరంగా పెరుగుతోంది. గురువారం ఉదయం 9 గంటల సమయానికి నది నీటి మట్టం 208.51 మీటర్లకు చేరింది. ప్రమాదకర స్థాయి కంటే మూడు మీటర్లు ఎగువన ప్రవహిస్తోంది. యమునా నది ఈ స్థాయిలో ప్రవహించడం చరిత్రలో ఇదే తొలిసారి.

భారీగా హత్నీకుండ్ నుంచి హరియాణా నిరంతరంగా వరదను దిగువకు విడుదల చేస్తుండటంతో నీటి మట్టం మరింత పెరిగే అవకాశముందని కేంద్ర జల కమిషన్ అంచనా వేస్తోంది. అదే జరిగితే పరిస్థితి 'అత్యంత ప్రమాదకరంగా' మారుతుందని హెచ్చరించింది. అయితే, ఈ మధ్యాహ్నం 2 గంటల తర్వాత నుంచి హరియాణా బ్యారేజ్ నుంచి నీటి విడుదల తగ్గొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. 1978లో నీటి మట్టం 207.49 మీటర్లకు చేరడంతో దిల్లీలో భీకర వరదలు సంభవించాయి. ఇప్పుడు ఆ రికార్డును కూడా దాటడంతో ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు.

నదులను తలపిస్తున్న రహదారులు..

యమునా నది ఉప్పొంగడంతో సమీప ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి మోకాలి లోతు నీరు చేరి నదులను తలపిస్తున్నాయి. సివిల్ లైన్స్ ప్రాంతంలో రింగ్ రోడ్డు పూర్తిగా నీటమునిగింది. కశ్మీరీ గేట్ - మంజు కా తిలాని కలిసే ప్రాంతంలో భారీగా వరద చేరి వాహనాల రాకపోకలకు నిలిచిపోయాయి. ఈ ప్రాంతం దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసం, దిల్లీ అసెంబ్లీకి కేవలం 500 మీటర్ల దూరంలోనే ఉంది. అటు దిల్లీ సచివాలయంలోకి వరద చేరింది.

స్కూళ్లకు సెలవులు..

వరద ముప్పు దృష్ట్యా అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే సహాయక చర్యల నిమిత్తం 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు, వరద పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేజీవాల్ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు కొన్ని రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు వెల్లడించారు.

తాగునీటి కొరత..

వరద ఉద్ధృతి కారణంగా దిల్లీలోని మూడు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను తాత్కాలికంగా మూసివేశారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి కొరత ఏర్పడొచ్చని సీఎం కేజ్రీవాల్ తెలిపారు. వరదల నేపథ్యంలో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. యమునా బ్యాంక్ మెట్రో స్టేషన్‌ను మూసివేశారు.

అటు ఉత్తరాదిన చాలా రాష్ట్రాల్లో భారీ వర్షాలు జలప్రళయం సృష్టించాయి. హిమాచల్ ప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు అనేక ప్రాంతాలు నీటి మునిగాయి. వరద సంబంధిత ఘటనల్లో ఈ ఒక్క రాష్ట్రంలోనే దాదాపు 90 మంది ప్రాణాలు కోల్పోయారు. అటు ఉత్తరప్రదేశ్‌లో 12 మంది మృతిచెందారు. హరియాణా, పంజాబ్‌లో 21 మంది మరణించారు. ఉత్తరాఖండ్‌లో వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో అనేక జతీయ రహదారులను మూసివేశారు.

అమ్మో.. ఈ చీర రూ.21 లక్షలా

ఆడవారికి చీరలపై ఉండే మక్కువ అంతా ఇంతా కాదు. జీవిత భాగస్వామి నుంచి అతిపలు కోరుకునేవాటిలో చీర ముందు వరుసలో ఉంటుంది. పండగలొస్తే ఈ చీరల ధరలు భర్తల జేబులకు పెద్ద చిల్లులే పెడతాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవు వస్త్రదుకాణంలో ప్రదర్శిస్తున్న రూ.21 లక్షల చీర చూస్తే ఏకంగా మతులే పోతాయి. శ్వేతవర్ణంలో అందంగా మెరిసిపోతున్న ఈ చీర దుకాణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వస్త్రం, తయారీ విధానం, కుట్టు వంటి వాటి వల్ల దీనికి ఇంత ధర పలుకుతున్నట్లు వస్త్ర వ్యాపారి తెలిపారు. దీని తయారీకి రెండేళ్ల పట్టిందన్నారు. స్థానికులతో అందంగా

అలంకరించిన ఈ చీరకు షిఫాన్, చికన్‌కారీ కుట్టే ప్రత్యేక ఆకర్షణ అని చెప్పారు.

భవనంలో అగ్నిప్రమాదం.. భయంతో కిందకు దూకిన వ్యక్తులు



లఖ్‌నవూ: గ్రేటర్ నోయిడాలోని ఓ భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గౌర్ సిటీ 1 ప్రాంతంలో ఉన్న గెలాక్సీ ప్లాజాలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో భయాందోళనకు గురైన పౌరులు.. అందులోనుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు భయంతో అరుస్తూ భవనం కిటికీల నుంచి కిందకు దూకి ప్రాణాలు రక్షించుకునేందుకు యత్నించారు. ఇలా మూడో అంతస్తు నుంచి దూకిన ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. అతడి తల, వెన్నెముక తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం.

ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక యంత్రాలు.. మంటలను ఆదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. అగ్ని ప్రమాదానికి పార్క్ నిర్మాణమే కారణం కావచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద సమయంలో భవనంలో ఎంతమంది ఉన్నారనే విషయం తెలియరాలేదు. ప్రస్తుతం రెస్క్యూ కొనసాగుతోంది. భవనంపై నుంచి కిందకు దూకుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

సాంబార్ ఇవ్వనందుకు రూ.3,500 ఫైన్..



మసాలా దోసె పార్సిల్‌లో సాంబార్ ఇవ్వలేదని రెస్టారెంట్‌పై ఓ వ్యక్తి వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన కమిషన్ ఆ హోటల్‌కు రూ.3,500 జరిమానా విధించింది. ఈ సంఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. బిహార్‌కు చెందిన మనీష్ పాఠక్ అనే న్యాయవాది టిఫిన్ కోసం తన తల్లితో కలసి హోటల్‌కు వెళ్లారు. రూ.140 చెల్చించి స్పెషల్ మసాలా దోసెను పార్సిల్ తీసుకున్నారు. కానీ, ఇంటికి వెళ్లి చూసే అందులో సాంబార్‌లేదు కేవలం దోసె, చట్నీ మాత్రమే ఉంది. మనీష్ ఆ విషయాన్ని తెలపటానికి మరుసటి రోజు అదే రెస్టారెంట్‌కు వెళ్లారు. సాంబార్ ఇవ్వటం మరచిపోయారని ఆ వ్యక్తి చెబితే.. 'ఏంటి, రూ.140తో హోటల్ మొత్తంగా కొంటావా' అంటూ మేనేజర్ ఎగతాళిగా మాట్లాడారు. దీంతో న్యాయవాది హోటల్ యాజమాన్యానికి నోటీసులు పంపారు.

నోటీసులకు యాజమాన్యం స్పందించలేదు. దీంతో జిల్లా వినియోగదారుల కమిషన్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. 11 నెలల విచారణ అనంతరం రెస్టారంట్‌దే తప్పని కోర్టు నిర్ధారించింది. అంతే కాదు ఏకంగా రూ.3,500 జరిమానా విధించింది. బాధితులను మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసినందుకు రూ.2వేలు, లిటిగేషన్ ఛార్జీలు కింద మొత్తం రూపాయలు ఫైన్ వేసింది. ఈ డబ్బును 45 రోజుల్లోగా చెల్లించాలని లేకపోతే 8శాతం వడ్డీని కలిపి చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

రక్తహీనతపై అవగాహనకు దక్షిణ భారతంలోని 21 నగరాల్లో పీఅండ్‌జీ హెల్త్ వారి 'నా నా ఎనీమియా బస్సు యాత్ర 2.0'

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గత సంవత్సరం భారతదేశంలోని ఉత్తరాది ప్రాంతంలో 'నా నా ఎనీమియా బస్సు యాత్ర'ను విజయవంతంగా చేపట్టిన పీఅండ్‌జీ హెల్త్, ఫాగ్సి (ద ఫెడరేషన్ ఆఫ్ ఆబ్స్టెట్రిక్ అండ్ గైనకలాజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా) సహకారంతో 'నా నా ఎనీమియా బస్సు యాత్ర 2.0' ను ప్రారంభించింది. భారతదేశంలోని దక్షిణాది ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించే ఉద్దేశంతో 'నా నా ఎనీమియా బస్సు యాత్ర 2.0' ఐరన్ డెఫిషియెన్సీ ఎనీమియా (ఐడీఏ)పై అవగాహన పెంచుతుంది. విశాఖపట్నంలో ప్రాక్టర్ అండ్ గాంబుల్ హెల్త్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిళింద్ థాటే, ఫాగ్సి ప్రెసిడెంట్ డాక్టర్ హృషికేశ్ పాయ్ కలిసి ప్రారంభించిన ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ మీదుగా సాగి బెంగళూరులో ముగుస్తుంది.

ఈ సందర్భంగా ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్ హెల్త్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ థాటే మాట్లాడుతూ, "ఈ ఏడాది 'నా నా ఎనీమియా బస్సు యాత్ర 2.0'ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇందులో రక్తపోటు పరీక్షలతో పాటు, 2000 మందికి పైగా వ్యక్తులకు ఉచితంగా గైనకాలజిస్ట్ / ఫిజీషియన్ ద్వారా స్క్రీనింగ్ పరీక్షను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. భారతదేశంలో ఐరన్ లోపంపై అవగాహన పెంచడానికి, దీనిపై పూర్తి విజ్ఞానం అందించేందుకు పి అండ్ జి హెల్త్ అంకితమైంది. గత సంవత్సరం ఉత్తర భారత నగరాలలో నా నా ఎనీమియా బస్సు యాత్ర ద్వారా గణనీయమైన సంఖ్యలో ప్రజలు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారు. ఇప్పుడు భారతదేశంలోని దక్షిణ ప్రాంతాలకు కూడా విస్తరించడానికి, ఐడీఏ ప్రారంభ లక్షణాలను గుర్తించడానికి, వాటిని అధిగమించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రజలను శక్తివంతం చేయడానికి ఆ విజయం మమ్మల్ని ప్రోత్సహించింది" అని తెలిపారు.

ఐరన్ లోపం పిల్లలు, గర్భిణులు లేదా రుతుస్రావం ఉన్న మహిళలు సహా అన్ని వయస్సుల వారిని ప్రభావితం చేస్తుంది ముఖ్యంగా ముందు చెప్పినవారికి ఈ ప్రమాదం ఎక్కువ. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్ -5) డేటా ప్రకారం, భారతదేశంలో ప్రతి ఇద్దరు మహిళల్లో ఒకరు రక్తహీనతతో బాధపడుతున్నారు.

ఉచితంగా 11 రకాల సేవలు

విజయనగరం: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అర్హులకు ధ్రువపత్రాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలపై ఆరా తీయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన 11 రకాల సేవలను ఉచితంగా అందజేయాలని చెప్పారు. మెరకముడిదాం మండలంలో ఆమె గురువారం విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధి పనులను పరిశీలించి, మండల అధికారులకు పలు సూచనలు చేశారు. పోషకాహార పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు, అంగన్‌వాడీ సెంటర్ నిర్వహణ, ఎనీమియా, పోషకాహార లోపం, సంపూర్ణ పోషణ, పిల్లలకు ఆరోగ్య తనిఖీలు తదితర అంశాలపై ఆరా తీశారు. గరుగుబిల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఇంటింటి సర్వే పై ఆరా తీశారు. జిల్లాపరిషత్ ఉన్నత పాటశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించి, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కిచెన్ షెడ్ ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని, రాగి జావ ను రుచి చూశారు. పదో తరగతి విద్యార్థుల పాఠ్య పఠనా స్థాయిని పరిశీలించారు.

భవనాలను వెంటనే ప్రారంభించాలి

నిర్మాణం పూర్తి అయిన సచివాలయం, ఆర్బికె, వెల్నెస్ సెంటర్ భవనాలను ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సాతాం వలస గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయాన్ని తనిఖీ చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రజలనుంచి వినతులు స్వీకరించారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారుల అభ్యసనా స్థాయిని తెలుసుకున్నారు. వారికి అందజేస్తున్న పోషకారం, విద్యా బోధన, ఆరోగ్య తనిఖీలు, గర్భిణులకు అందజేస్తున్న పోషకాహారం తదితర అంశాలపై ఆరా తీశారు. వివిధ రికార్డులను తనిఖీ చేశారు.

రీ సర్వే త్వరగా పూర్తి చేయాలి

భూముల రీ సర్వే ప్రక్రియను మండలంలో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రతి గ్రామాన్ని సంపూర్ణంగా సర్వే చేసి రికార్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఏ గ్రామంలో కూడా పెండింగ్ ఉండకూడదని స్పష్టం చేశారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్షించారు. పాత తాసిల్దార్ కార్యాలయం మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.

బుదరాయవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, ఓపీ , రక్త హీనత కేసులు తదితర అంశాలపై ఆరా తీశారు. మందులు సరఫరా, వైద్య పరికరాల పనితీరును తెలుసుకున్నారు. పిహెచ్సిల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని, రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కలెక్టర్ నాగలక్ష్మి కోరారు.

ఈ పర్యటనలో చీపురుపల్లి ఆర్‌డిఓ ఎం.అప్పారావు, డిఎల్‌డిఓ నిర్మలాదేవి, డిప్యూటీ ఈవో బ్రహ్మాజి, డ్వామా ఏవో లక్ష్మణ్ , తాసిల్దార్ విజయభాస్కర్, ఎంపీడీఓ రత్నం, ఏవో శ్రావణి తేజ, ఎంఇవోలు, ఇంజనీరింగ్ అధికారులు, డాక్టర్లు, ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు, సచివాలయ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బార్ అధ్యక్షులు కేవి.స్వామికి సత్కారం

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక కోర్టు బార్ అధ్యక్షులు కేవీ స్వామిని బీజేపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఘణంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ న్యాయవాది స్వామి రెండవసారి బార్ అధ్యక్షులు కావడం సుభపరిణామమని,గతంలో 2013లో మొదటిసారి బార్ అధ్యక్షులు ఎన్నికైనప్పుడు కోర్టు ప్రాంగణంలో పలు సేవాకార్యక్రమాలు చేసారని,న్యాయవాదుల కోసం ఫంక్షన్ హాల్ కూడ కట్టించారని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో చినగంట్యాడ మండల ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ , ఐటి సెల్ ఇంచార్జ్ రామస్వామి,నాయుడు,రాము, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.మల్లికార్జున ఐఏఎస్‌ని కలిసిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున ఐఏఎస్‌ని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో వచ్చిన వినతులు మరియు పలు అభివృద్ధి పనులుపై కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు.

డోన్‌లో దారి దోపిడీ.. రూ.4 కోట్లు ఎత్తుకెళ్లిన దుండగులు

నంద్యాల జిల్లాలోని డోన్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని దుండగులు కారును అడ్డగించి భారీ దోపిడీ చేశారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపునకు వెళ్తున్న కియా కారును అడ్డగించిన దుండగులు.. రూ.4 కోట్లు నగదును దోచుకెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కారులో ఉన్న వారిని నిర్మానుష్య ప్రాంతంలో వదిలేసిన దొంగలు.. దోపిడీకి ఉపయోగించిన కియా కారును ఆత్మకూరు సమీపంలో వదిలి వెళ్లారు. అయితే, గత కొన్ని రోజులుగా నంబర్ లేని కారును ఎవరూ తీసుకెళ్లేందుకు రాకపోవడంతో ఆత్మకూరు పోలీసులు కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ దోపిడీకి గురైన బాధితులు రాతపూర్వకంగా కాకుండా మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో డోన్ పోలీసులు రహస్యంగా దర్యాప్తు చేపట్టారని సమాచారం. బాధితులు గుజరాత్ రాష్ట్రం భావనగర్‌కు చెందిన వారిగా తెలుస్తోంది. ఈ దోపిడీపై పోలీసులు బాధితులు స్పందించడం లేదు.

గతంలోనూ ఈ హైవేలో కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద ముంబయికి చెందిన బంగారం వ్యాపారి హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తుండగా కారును అడ్డగించి రూ.5 కోట్ల మేర రాజస్థాన్ గ్యాంగ్ దోచుకెళ్లారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నిందితుల కోసం వెళ్లిన పోలీసులపై దొంగలు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయి. అలాగే ఓబుళాపురం మిట్టవద్ద రూ.2 కోట్ల విలువైన ఐటీసీ కంపెనీకి చెందిన సిగరెట్ల కంటైనర్‌ను దోచుకెళ్లారు. ఈ మార్గంలో ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటూనే ఉంటున్నాయి.

ఈ నెల 19 నాటికి ఏర్పాట్లు పూర్తి కావాలి

విజయనగరం: ఈ నెల 20 నుండి జిల్లాలో నిర్వహించే ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి లైన్ డిపార్టుమెంటు అధికారులంతా తమ శాఖలకు అప్పగించిన ఏర్పాట్లను ఈ నెల 19 నాటికే పూర్తి గావించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. రోజుకు కనీసం వెయ్యి మంది అభ్యర్థులు హాజరు అయ్యే అవకాశం ఉందని, ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాలి ని విజయవంతం చేయాలని సూచించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి వారితో సమన్వయం చేసుకుంటూ అవసరమగు ఏర్పాట్లను గావించాలన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లోనిర్వహించిన సమావేశం లో జిల్లా అధికారులతో ఏర్పాట్లు, నిధుల సమీకరణ, ఖర్చుల పై సమీక్షించారు. ఈ ర్యాలీ కి అన్ని శాఖలు సమన్వయం తో పని చేయాలన్నారు. పి.టి.సి లో జరిగే ఈ ర్యాలీ కి అవసరమగు బారికాడింగ్ , రన్నింగ్ ట్రాక్ , రైన్ ప్రూఫ్ షెల్టర్స్ , షామియానాలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని, పోలీస్ అధికారులకు, లైటింగ్, విద్యుత్ ఏర్పాట్లను చేయాలని, విద్యుత్ అధికారులకు , సిసి టి వి లను, ఐ.టి కు సంబంధించిన కార్యక్రమాలను డి.ఐ.ఓ చూడాలని సూచించారు. తాగు నీరు, స్నాక్స్, తాత్కాలిక మరుగుదొడ్లు , అందరికీ ఆహారం, అల్పాహారం చూడాలని విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు ఆదేశించారు. అవసరం మేరకు వాహనాలను , బస్సు లను ఏర్పాటు చేయాలని జిల్లా రవాణా అధికారికి సూచించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లో మాట్లాడగల ఉపాధ్యాయులను అనౌన్స్మెంట్ కోసం ఏర్పాటు చేయాలని డి.ఈ.ఓ కు సూచించారు. సెట్విజ్ సి.ఈ.ఓ అందరి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సమన్వయం చేసుకోవాలని అన్నారు. అధికారులంతా పి.టి.సి గ్రౌండ్స్ ను సందర్శించి అవసర్తమగు ఏర్పాట్లను ఆర్మీ అధికారులతో కూడా మాట్లాడుతూ చేపట్టాలన్నారు.

ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా ఎస్.పి దీపికా పాటిల్ , సెట్విజ్ సి.ఈ.ఓ బి. రాంగోపాల్ , మున్సిపల్ కమీషనర్ శ్రీరాములు నాయుడు, డి.ఎస్.పి శేషాద్రి, డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకట రమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం సవరణ ప్రకటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఐదవ జోన్ పరిధిలోని జ్ఞానాపురం కార్యాలయము నందు నేడు తేదీ 14.07.2023 (శుక్రవారం)న ఉదయం 11 గంటలకు జరగవలసిన జ్ఞానాపురం కాన్వెంట్ జంక్షన్ వద్ద ఐ.ఓ.సి.ఎల్. పెట్రోల్ బంక్ స్థలం వేలం అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని జోనల్ కమిషనర్ ఆర్జీవి కృష్ణ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. తదుపరి బహిరంగ వేలం యొక్క వివరాలు త్వరలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, పూర్తి సమాచారం కొరకు 5వ జోన్ జ్ఞానాపురం జోనల్ కార్యాలయం పర్యవేక్షకులను వారి పని వేళలో సంప్రదించవలసినదిగా వేలంపాటలో పాల్గొనే గుత్తేదారులకు తెలియజేయడమైనది.

గిరిజన సంక్షేమ రాయితీ: ఆంధ్రప్రదేశ్ లో సై-టెక్ హబ్స్ నెలకాల్పుటకు గీతం విశ్వవిద్యాలయము డిఎస్.టి నుంచి 3.65 కోట్లు అందుకుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని ఎంపిక చేయబడిన గ్రామాలలో స్థానిక షెడ్యూల్డ్ తెగ (ఎస్.టి) జనాభా సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుట కొరకు గీతం (విశ్వవిద్యాలయముగా పరిగణించబడింది) ఒక సంచలనాత్మక ప్రయత్నములో పరివర్తనాత్మక విధానాన్ని ప్రారంభించింది. నాలుగు (04) సైన్స్ టెక్నాలజీ ఆవిష్కరణ హబ్స్ (గీతం ఎస్.టి.ఐ హబ్స్) స్థాపించడం ద్వారా, ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ, వ్యవస్థాపకత కొరకు ఒక వేదికను సృష్టించుటకు వారి జీవనశైలిలో గణనీయమైన పురోగతికి దారితీసే విధంగా, గిరిజన యువతకు సాధికారతను అందించుటకు, విద్యా సంబంధ పరిశోధన మరియు సామాజిక సేవను సమ్మిళితం చేస్తోంది.

భారత ప్రభుత్వము యొక్క శాస్త్రీయ మరియు సాంకేతిక మంత్రిత్వశాఖ ద్వారా నిధులు సమకూర్చబడి, మరియు శాస్త్రీయ మరియు సాంకేతిక విభాగము (డిఎస్.టి) పర్యవేక్షణలో అమలు చేయబడవలసిన ఈ ఎస్.టిఐ హబ్స్ పాడేరు మరియు అరకు లోయ మండలాలలో ఇటువంటి రకాలలో మొదటివి.

పన్ను చెల్లింపుదారుల లావాదేవీలు సులభంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆదాయపు పన్ను శాఖ పన్ను చెల్లింపుదారుల లావాదేవీలు సులభంగా జరిగేలా తగిన చర్యలు తీసుకుంటూ , అదే సమయంలో ప్రోత్సహిస్తోంది. ఈ అంశాల దిశగా ఆదాయపు పన్ను శాఖ ఇన్కమ్ టాక్స్ రిటర్న్ పాఠాలను సరళంగా తయారుచేసింది మరియు ఆ రిటర్న్ పాఠాలను పన్ను చెల్లింపుదారులు సులభంగా ఆన్లైన్ లో సమర్పించవచ్చును . ఆదాయపు పన్ను శాఖ పన్ను చెల్లింపుదారులపై ఉంచిన నమ్మకంతో రిటర్న్ సమర్పించు సమయంలో వారు క్లెయిమ్ చేసిన తగ్గింపు లు మరియు మినహాయింపులు కు సంబంధించిన రుజువులు కానీ పత్రాలు కానీ ఆన్లైన్లో సమర్పించనక్కర్లేదు ఆలా సమర్పించబడిన రిటర్న్స్ త్వరితగతిన ప్రాసెస్ చేయబడతాయి, పన్ను చెల్లింపుదారులకు రావాల్సిన రిఫండ్ ఏదైనా ఉంటే దానిని వెంటనే స్వచ్ఛందంగా పొందు పరచబడిన ఆయా బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతుంది

అదే సమయంలో ఆదాయపు పన్ను శాఖ తమ వద్ద దాఖలు చేయబడిన రిటర్న్స్ లో పన్ను చెల్లింపు దారులు క్లెయిమ్ చేసిన మినహాయింపులు తగ్గింపులు యొక్క ఖచ్చితత్వాన్ని వాటిని క్లెయిమ్ చేయడానికి పన్ను చెల్లింపుదారులు కు కలిగిన అర్హతలను క్షున్నంగా పరీక్షిస్తుంది ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ని ఎక్కువ మంది జీతాలు పొందుతున్న పన్ను చెల్లింపుదారులు తమకు అర్హత లేని మరియు అసంబద్ధమైన మినహాయింపులు , తగ్గింపులు వారి రిటర్న్స్ లో కోరుతూ వాటి ఆధారంగా చెల్లించిన పన్నులను తిరిగి రిఫండ్ తీస్కుకోవడానికి ప్రయత్నించినట్లు ఆదాయపు పన్ను శాఖ కనుగొనడమైనది. ఇలా అసంబద్ధమైన రిఫండ్ క్లెయిమ్ చేసినవారిలో ప్రభుత్వ శాఖలో పనిచేసే ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు మరియు ప్రతిష్టాత్మక సాఫ్ట్వేర్ కంపెనీలలో పనిచేసే ఉద్యోగులు వున్నారు. ఈ ఉద్యోగులలో కొంతమంది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు అవతల వున్న కంపెనీలలో పనిచేస్తూ, వారి పాన్ నెంబర్ లు ఈ రాష్ట్రాలలో కలిగి ఉన్నట్లు గసమానించడం జరిగింది. వీరిలో ఎక్కువ మంది తమకు జీతం చెల్లించే యాజమాన్యం ఆయా చెల్లింపు సమయాల్లో తగ్గించిన పనులలో సుమారు డెబ్బై అయిదు శాతం నుండి తొంబై శాతం మేర రిఫండ్ క్లెయిమ్స్ చేసారు.

ఈ విషయాలలో క్షేత్ర స్థాయిలో జరిపిన విచారణలో తెలిసిన విషయాల ప్రకారం జీతాలు తీసుకుంటున్న కొంతమంది సులభంగా మోసపోయే ఉద్యోగులు మధ్యవర్తుల మాటలకూ ఆకర్షితులై ఇటువంటి అసంబద్ధమైన క్లెయిమ్స్ చేయడం వలన వచ్చే పర్యవసనాలను గురించి కూడా ఆలోచన చేయకుండా రిఫండ్ క్లెయిమ్స్ చేయడం అనే ప్రక్రియకు అలవాటు పడుతున్నట్లు గమనించడం జరిగింది. ఈమధ్య ఆదాయపు పన్ను శాఖ ఈ విధంగా సలహాలు ఇచ్చిన కొంతమంది మధ్యవర్తుల కొంత కీలక సమాచారాన్ని కనుగొనడమైనది. వారు ఎక్కువ సంఖ్యలో అర్హతలేని మరియు అసంబద్ధమైన మినహాయింపులతో కూడిన రిటర్న్స్ వారి ఖాతాదారుల తరపున దాఖలు చేసిన ఈ ,లావాదేవీలకు సంబంధించిన కొంత కీలక సమాచారాన్ని కనుగొనడమైనది వారు ఎక్కువ సంఖ్యలో అర్హతలేని మరియు అసంబద్ధమైన మినహాయింపులతో కూడిన రిటర్న్స్ ఖాతాదారుల తరపున దాఖలు చేసినట్లు తద్వారా పెద్ద మొత్తంలో రేఫండ్స్ తీసుకున్నట్లు ఈ ప్రక్రియలో వారు కొంత మొత్తాని కమిషన్ రూపంలో తీసుకున్నట్లు కూడా అంగీకరించడమైనది అటువంటి తప్పుడు మినహాయింపులు కోరిన పన్ను చెల్లింపుదారులు పేర్లను వారు తమ వద్ద కొన్ని పాంత్రాలలో నమోదు చేసినట్లు కనుగొనడమైనది. వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కొంతమంది పన్ను చెల్లింపుదారులను ప్రశ్నించినపుడు తెలిసిన విషయాల ప్రకారం, వారు అర్హత లేని మినహాయింపులు కోరినట్లు మరియు వారు తద్వారా రిఫండ్ పొందినట్లు అంగీకరించారు. ఈ విషయాలను గ్రహించిన ఎక్కువమంది ఉద్యోగులు సవరించబడిన రిటర్న్స్ ఇప్పటికి దాఖలు చేసారు. మరికొంతమంది ఆ ప్రక్రియలో వున్నారు. తదుపరి ఆయా పన్ను చెల్లింపు ల విషయంలో సలహాదారులు మధ్యవర్తుల పై చర్యలకు ఆదాయపు పన్ను శాఖ సిద్ధం అవుతుంది. ఆదాయపుపన్ను చట్టం 1961 ప్రకారం ఆదాయ వివరాలను తప్పుగా సమర్పించినా మరియు అర్హతలేని మినహాయింపులు , తగ్గింపులు వారి ఆదాయూయం నుండి కోరినా తరువాతి పరిణామాలు చాల కఠినంగా ఉంటాయి. ఈ పరిణామాలలో పన్నెండు శాతం వడ్డీ రెండు వందల శాతం పన్ను పెనాల్టీ రూపంలో వసూలు చేయడంతో బాటు ప్రాసిక్యూషన్ చేసి రెండు సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించే పర్యవసానాలు ఉంటాయి.

అయితే ఈ ప్రక్రియలో తప్పుడు క్లెయిమ్స్ చేసి రిఫండ్ పొందిన పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్ను చట్టం లోని సెక్షన్ 139 (8ఏ) ప్రకారం మదింపు సంవత్సరాలు 2021-2022 మరియు 2022-2023 కు సమర్పించిన రిటర్న్స్ దాఖలు చేసి 140 బి సెక్షన్ ప్రకారం పన్ను చెలించాలి. మదింపు సంవత్సరం 2023-2024 కొరకు ఇప్పటికే రిటర్న్స్ సమర్పించినవారు 139(5) సెక్షన్ ప్రకారం సవరించిన రిటర్న్స్ దాఖలు పరచవచ్చును.

పైన పేర్కొనబడ్డ విషయాల తీవ్రత దృష్ట్యా మదింపు సంవత్సరాలు 2023-2024, 2022-2023, 2021-2022 కోసం చేసిన రిటర్న్స్ లోని అర్హత లేని తప్పుడు క్లెయిమ్స్ ను సరిచేసుకొని పున:పరిశీలన తరువాత సవరించిన రిటర్న్స్ దాఖలు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని పన్ను చెల్లింపుదారులు కు ఆదాయపు శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ ప్రక్రియలో ఏదేని సహాయం లేదా సందేహాల నివృతి కోసం స్థానిక ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంలో వున్న నాయకర్ భవన్ కేంద్రాన్ని సంప్రదించవచ్చును. లేదా www.incometaxindia.gov.in వెబ్సైట్లను సంప్రదించవచ్చును. హెల్ప్ లైన్ నెంబర్ 18001030025/18004190025 కు సంప్రదించవచ్చును. సవరించబడింది రిటర్న్స్ ఎలా దాఖలు పరచాలి అనే విషయాన్నీ యూట్యూబ్లో అందుబాటులో ఉంచడం జరిగింది. దీనిని పన్ను చెల్లింపు దారులు సహాయకారిగా వాడుకొనవచును.

https://www.youtube.com/watch?v=Vp3uNSULHtA

ఉపమాక క్షేత్రంలో చాగంటి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ప్రవచనకారులు , ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు గురువారం ఉదయం ఉపమాక వెంకన్న క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణ పల్లి కృష్ణమాచార్యులు, భాగవతం సాయి గోపాల ఆచార్యులు ఆలయం మర్యాదలు, పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఉపమాక క్షేత్ర విశిష్టతను స్థల పురాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు చాగంటికి వివరించారు. గరుడాద్రి పర్వతంపై వెలసిన స్వామి వారి నిజరూపాన్ని నేరుగా మెట్లు ఎక్కి చాగంటి దర్శించుకున్నారు. ఆయన గోత్రనామాలతో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి శేష వస్త్రాన్ని చిత్రపటాన్ని చాగంటికి బహుకరించారు.

ఆయన ఉపమాక క్షేత్రానికి వచ్చిన విషయం తెలుసుకున్న వెంటనే నిమిషాల్లోనే చుట్టుపక్కల గ్రామానికి చెందిన అనేకమంది భక్తులు ఆలయానికి వచ్చారు. కింద ఆలయంలో దర్శనం అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలోనే కాసేపు భక్తులను ఉద్దేశించి, అనుగ్రహ భాషణం చేశారు.

ఉపమాక క్షేత్రం విశిష్టతలకు నిలయం

ఉపమాక వెంకటేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శించుకున్న అనంతరం , తనకు ఎంతో మధురానుభూతి కలిగిందని చాగంటి కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. స్వామి వారి నిజరూపానికి నిత్యం అభిషేకం చేయడం, ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా కొండ దిగువున ప్రధాన ఆలయాన్ని నిర్మించడం, అనేక సేవలో విశేష పూజలు అన్నీ ఉత్సవ మూర్తులకే నిర్వహించడం చాలా అరుదుగా ఉంటుందన్నారు.

కొండపై ఉన్న ధ్రువమూర్తి (నిజరూపం) అశ్వారూఢుడై స్వామివారు లక్ష్మీ సమేతంగా దర్శనమివ్వడం ఈ ప్రాంత ప్రజలకు ఒక వరమన్నారు. ఇంద్రియాలను అశ్వాలతో పోల్చుతారని, ఇంద్రియాలకు లోనై మనిషి పాడైపోతున్నాడని, అటువంటి ఇంద్రియాలు అదుపులో పెట్టి, మనిషికి ఉత్తమ గతులను ప్రసాదించేది శ్రీమన్నారాయణుడే అన్నారు. అందుచేత ఉపమాక క్షేత్రాన్ని దర్శించుకోవడం వల్ల ఇంద్రియాలను జయించే భాగ్యం కలుగు తుందన్నారు.

కలియుగంలో మనిషి కష్టాలను కడతేర్చి ఒడ్డుకు చేర్చే దైవమే వెంకటేశ్వర స్వామి అన్నారు. అవకాశం ఉన్నప్పుడు ఉపమాకలో భాగవతం సప్తాహం ప్రవచనాలు చెప్పాల్సిందిగా, ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు చాగంటి ని కోరగా ఆయన పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో శ్రీవారి సేవకులు నున్న సుభాష్, కొత్త భగవాన్, గోర్సఅప్పలాచారి, గురుభవానీ దవరసింగి రాంబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గురువారం ఆలయ అర్చకులు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యం లో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు స్వర్ణ తులసీదళార్చన , జరిపించారు గురువారం, ఉదయం స్వామివారికి స్వర్ణ తులసీదళార్చన లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ తులసీదళార్చన చేయించుకుంటున్నారు, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ తులసీదళార్చన , సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత కృష్ణవేణిని ఘనంగా సత్కరించిన కేఎన్ఆర్

గాజువాక, (విశాఖ సమాచారమ్): బీజేపి సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమంలో బాగంగా నియోజకవర్గ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో గాజువాక అఫీషియల్ కోలనీ లో నివాసం వుంటున్న ఉత్తమ జాతీయ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత కృష్ణవేణి ఇంటికి వెల్లి ఘనంగా సత్కరించి ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల సేవ సుపరి పాలన పేదల సంక్షేమం రూపొందించిన కరపత్రం అందజేసారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ పార్టీ పెద్దల సూచనల మేరకు నియోజకవర్గంలో గల వివిద రంగాలకు చెందిన 150 మంది ప్రముఖుల ఇంటికి వెల్లి కలసి సత్కరించి ప్రధాని మోది సుపరిపాలన వివరించి ఆ పోటోలను సరల్ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకొని, ప్రధాని మోదీ గారిని కలసిన పి.కృష్ణవేణి టీచర్ గారు ప్రస్తుతం అగనంపూడి హైస్కూల్ లో ఉద్యోగం చేస్తున్నారని అన్నారు. ఆమె పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. శాలువాతో సత్కరించి పాదాభి వందనం చేసారు. కార్యక్రమంలో వెంకట్రావు ,దీప్తి ,బాగ్య ,రాజశేఖర్ రామస్వామి నాయుడు, సురేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండండి

కార్యదర్శులకు అవగాహన, శిక్షణ తరగతులలో జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ వార్డ్ సచివాలయ శానిటరీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం ఆయన సిరిపురం లోని వివిఎఆర్డిఏ చిల్డ్రన్స్ ఎరీనా థియేటర్ లో సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ కార్యదర్శులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జూలై నెల నుండి డిసెంబర్ నెల వరకు ఈ ఆరు నెలలు దోమల వృద్ధికి కీలకమని, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, పైలేరియా, జపనీస్ మొదలైన వాటి నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం వాలంటీర్లు, కార్యదర్శులు, హెల్త్ అసిస్టెంట్లు, మలేరియా సిబ్బంది, ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధులకు కారణమైన దోమల ఉత్పత్తి పై అవగాహన కల్పించడంతోపాటు ఆ ఇంటి, పరిసరాలలో ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు, జాడీలు, కుండీలు, మనీ ప్లాంట్స్, టైర్లు, రిఫ్రిజిరేటర్లు, ఖాళీ సీసాలు, కొబ్బరి చిప్పలలో నీటి నిలువలు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి నివారణ మార్గాల ద్వారా దోమల వృద్ధి అరికట్టాలన్నారు. ఐ.ఆర్.ఎస్. స్ప్రేయింగ్, ఫాగింగ్, గంబోజి ఫిష్, ఆయిల్ బాల్స్, స్ప్రేయింగ్ ద్వారా దోమలను అరికట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగ్యూ దోమ మంచినీటిలోనే గుడ్లు, లార్వా, ప్యూపా, ప్రొడగా వృద్ధి చెందుతుందన్నారు. డెంగ్యూ అనేది వైరస్ అని, త్రివరమైన జ్వరము తలనొప్పి, వాంతులు ప్లేట్లెట్స్ తగ్గిపో వడం లాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు ప్రమాద స్థితికి చేరుకుంటారని, దీనికి ప్రత్యేకించి మందులు లేవని కొద్దిపాటి జాగ్రత్తలతోనే వాటిని నివారించవచ్చు అన్నారు.

అనంతరం కార్యదర్శులకు అవగాహనతో పాటు శిక్షణ కార్యక్రమం జిల్లా మలేరియా అధికారి, జివిఎంసి బయాలజిస్ట్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జిల్లా వైద్యాధికారి జగదీశ్వరరావు, జివిఎంసి బయాలజిస్ట్ సాంబమూర్తి, డిస్టిక్ మలేరియా ఆఫీసర్, మలేరియా ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ గా మారోజు శ్రీనివాస్

అభినందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం కొత్త రోడ్డు జంక్షన్ లో ఉన్నటువంటి శ్రీ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు కొలువుదీరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ పెద్ద ఎత్తున వైయస్సార్ సిపి నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ హాజరై ఈ అవకాశాన్ని విశాఖ నగర బులియన్ మర్చంట్ అధ్యక్షుడు విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన మారోజు శ్రీనివాసరావు కల్పించినందుకు శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ వేణుమాధవ్ అభినందనలు తెలిపారు అలాగే మిగతా ధర్మకర్తల మండలి సభ్యులకు కూడా నూతనంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం యొక్క అభివృద్ధి మరియు దైవ కార్యక్రమాలలో మీ కమిటీ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

నేత్రవైద్యుడు గుళ్లపల్లి ఎన్ రావుకు అరుదైన గౌరవం

ఆక్స్‌ఫర్డ్ ఆప్తల్మాలజీ కాంగ్రెస్‌లో ప్రసంగం తొలి భారతీయ డాక్టర్‌గా రికార్డు

ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు, ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు అరుదైన గౌరవం దక్కింది. తాజాగా యూకేలోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలో జరిగిన 106వ ఆప్తల్మాలజీ కాంగ్రెస్‌లో ఆయన 'డోయిన్ స్మారకోపన్యాసం' చేశారు. దాదాపు వందేళ్లకు పైబడిన డోయిన్ స్మారకోపన్యాస చరిత్రలో ప్రసంగం చేసిన తొలి భారతీయ ఆప్తల్మాలజిస్టుగా డాక్టర్ జీఎన్‌రావు రికార్డు సృష్టించారని బుధవారం ఎల్వీప్రసాద్ ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు.. 'ఏ కార్నియా కేర్ సిస్టమ్‌బీ ఎవల్యూషన్' అనే అంశంపై మాట్లాడారు. ప్రపంచంలో కార్నియా అంధత్వ సమస్య భారత్‌లో ఎక్కువగా కన్పిస్తోందని, రెండు కళ్లల్లో కార్నియా అంధత్వంతో 1.3 మిలియన్ల మంది బాధపడుతున్నట్లు వెల్లడించారు. దాతల నుంచి సేకరించిన కార్నియాలను ఇతరులకు అమర్చడంతో దేశంలోనే ఎల్వీ ప్రసాద్ వైద్య సంస్థ ముందుందన్నారు. ఆక్స్‌ఫర్డ్ ఆప్తల్మాలజికల్ కాంగ్రెస్ ప్రతినిధి తిమోతీ డాబ్స్ మాట్లాడుతూ డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావును కొనియాడారు.

SAPTARUSHI CHARITABLE TRUST
"15-07-2023 అనగా శని త్రయోదశి రోజున ఈ రాశులవారికి శాస్త్రోక్తంగా శని దోష నివారణకై తైలాభిషేకములు నిర్వహించబడును."
(అష్టమి శని)
పునర్వసు - 4 వ పాదం
పుష్యమి - 1,2,3,4 పాదాలు
ఆశ్లేష - 1,2,3,4 పాదాలు
(అర్ధాష్టమి శని)
విశాఖ-4 వ పాదం
అనురాధ-1,2,3,4 పాదాలు
జేష్ఠ-1,2,3,4 పాదాలు
(ఏలినాటి శని)
ఉత్తరాషాడ-1,2,3,4 పాదాలు
శ్రవణం-1,2,3,4 పాదాలు
ధనిష్ఠ, మకర, కుంభం, మీన రాశులకు
Scan & Pay
Amount : 501/-
Place : మందేశ్వరాలయం, మందపల్లి, రావులపాలెం
+91 8179163833
www.saptarushi.in
Sri Ram Nagar, Peddagolla Palem, Sabbavaram (MD), Visakhapatnam-531035.

Sugar Free Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం
ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED HEALTH AND HAPPINESS
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, Sudhakar : 7981904385.